విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 47 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 2 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE -47 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 2 SUNDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# ఆ పార్టీకి హీన పక్షం 120 సీట్స్: ఫిక్స్ అయిపోండి

అమరావతి : ఓట్ల లెక్కింపు గడువు సమీపిస్తోన్న కొద్దీ.. ఏపీలో ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంటోంది. అందరి దృష్టీ కౌంటింగ్ డే మీదే నిలిచింది. తమ పార్టీ అధికారంలోకి వస్తుందంటూ అటు వైఎస్ఆర్ కాంగ్రెస్, ఇటు తెలుగుదేశం కూటమి ఆత్మ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తోన్నాయి. ధీమాగా ఉంటోన్నాయి. ఆ ధీమాతోనే ఆయా పార్టీల అధినేతలు విదేశీ పర్యటనల్లో ఉంటోన్నారు. ఏపీలో ఈ నెల 13వ తేదీన పోలింగ్ ముగిసిన విషయం తెలిసిందే. ఒకే విడతలో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు ఓటింగ్ పూర్తయింది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఏపీతో పాటు దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల ఫలితాలూ వెలువడేది అప్పుడే. ఎవరు రాజవుతాడు? ఎవరు బంటు.. అనేది తేలుతుందారోజున. కాగా ఈ సాయంత్రం 6:30 గంటల తరువాత ఎగ్జిట్ పోల్స్ సందడి మొదలైంది. ఏపీలో జరిగిన 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ, తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఒక్కసారిగా వెలువడటం



ప్రారంభమైంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భంగా వెలువడే ఫలితాలకు ఇంచుమించుగా సరిపోయేలా ఇవి ఉండొచ్చు. ఇండియాటుడే-మైయాక్సిస్, చాణక్య, ఇండియా టీవీ, న్యూస్ 18, సీఎన్‌బీసీ, ఎన్డీటీవీ- జన్ కీ బాత్, టైమ్స్ నౌ ఈటీజీ.. వంటి పలు జాతీయ మీడియా సంస్థలతో పాటు ఏపీ-తెలంగాణకు చెందిన ఆరా వంటి ఎన్నికల సర్వే సంస్థలు తమ అంచనాలను వెల్లడిస్తోన్నారు. కొందరు ప్రముఖ సెఫాలజిస్టులూ తమ అంచనాలను విడుదల చేశారు. ప్రముఖ సెఫాలజిస్ట్, ఎన్నికల సర్వే సంస్థ చాణక్య ప్రతినిధి పార్థా దాస్.. తన అంచనాలను విడుదల చేశారు. ఏపీలో ఎవరు అధికారంలోకి వస్తారనే విషయంపై స్పష్టతనిచ్చారు. ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండోసారి అధికారాన్ని అందుకుంటుందని పార్థా దాస్ తెలిపారు. ఈ అంచనాల ప్రకారం- వైఎస్ఆర్సీపీకి 110 నుంచి 120 అసెంబ్లీ స్థానాలు లభిస్తాయి. లోక్‌సభలో కూడా వైఎఆర్సీపీదే ఆధిపత్యం కొనసాగుతుంది. మొత్తంగా వైఎస్ఆర్సీపీకి 50 శాతం మేర ఓట్లు పోల్ అవుతాయి. జనసేన- భారతీయ జనతా పార్టీతో కలిసి కూటమి కట్టినా తెలుగుదేశం పార్టీకి మరోసారి పరాభవం తప్పకపోవచ్చు. టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి.. 55 నుంచి 65 స్థానాలు మాత్రమే దక్కుతాయి. మరోసారి ప్రతిపక్షంలో కూర్చునే పరిస్థితి తలెత్తవచ్చు. టీడీపీ కూటమికి పడే ఓట్ల శాతం.. 46గా లెక్క కట్టారు పార్థా దాస్. పురుషుల ఓట్లల్లో టీడీపీ కంటే వైఎస్ఆర్సీపీ నాలుగు శాతం వరకు వెనుకంజ వేసినప్పటికీ.. మహిళల ఓట్లల్లో మాత్రం ఏకంగా 12 శాతం మేర ముందంజలో ఉంది.

# కేంద్రంలో మళ్లీ ఎన్డీయే- భారీ మెజార్టీతో హ్యాట్రిక్ ఖాయం..!

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఇవాళ వెలువడుతున్నాయి. ఇందులో భాగంగా రిపబ్లిక్-పీమార్ క్యూ ఎగ్జిట్ పోల్ కూడా ఫలితాలు విడుదల చేసింది. ఇందులో దేశవ్యాప్తంగా ఎన్డీయే కూటమికీ, ఇండియా కూటమికీ మధ్య జరిగిన పోరులో ఏం జరిగిందో తేల్చేసింది. ఎన్డీయే కూటమి ఈసారి 359 సీట్లు సాధించి వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తేలింది. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 359 సీట్లు లభిస్తాయని, ఇండియా కూటమికి కేవలర 154 సీట్లు మాత్రమే లభిస్తాయని రిపబ్లిక్ టీవీ-పీమార్ క్యూ ఎగ్జిట్ పోల్ లో తేలింది. ఇతరులకు 30 సీట్లు లభిస్తాయని



రిపబ్లిక్ పోల్ తేల్చింది. ఈసారి ఎన్డీయే కూటమి టీడీపీ, జనసేనతో పాటు పలు కొత్త మిత్రులను కలుపుకుని పోటీ చేసింది. ఈ నేపథ్యంలో ఎన్డీయే కూటమి హ్యాట్రిక్ విజయం సాధించబోతోందని రిపబ్లిక్ టీవీ తేల్చేసింది. విపక్షంలో ఉన్న కాంగ్రెస్, టీఎంసీ, ఆప్, డీఎంకే వంటి పార్టీలు ఈసారి కూడా అంత మెరుగైన ప్రదర్శన చేయలేకపోయినట్లు రిపబ్లిక్ టీవీ ఎగ్జిట్ పోల్ తేల్చింది. దీంతో ఈసారి కూడా విపక్షాలకు నిరాశ తప్పడం లేదని తేలిపోయింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రదర్శన ఏమాత్రం మెరుగుపడలేదని ఈ ఎగ్జిట్ పోల్ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

# ఢిల్లీ రికార్డు ఉష్ణోగ్రత.. సెన్సర్ ఎర్రర్ కారణం: కేంద్రం



ఢిల్లీ: ఈ ఏడాది భానుడి ప్రతాపానికి దేశ ప్రజలు అల్లాడిపోయారు. ఇటీవల ఢిల్లీ లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముంగేశ్‌పుర్‌లో వాతావరణ స్టేషన్‌లో అత్యధికంగా 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు చూపించింది. దీనిపై తాజాగా కేంద్రం స్పందించింది. దానికి సెన్సార్ సరిగా పని చేయకపోవడమే కారణమని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ''మే 29న ముంగేశ్‌పుర్‌లో 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీనిపై భారత వాతావరణ విభాగం విచారణ జరిపింది. మూడు డిగ్రీల సెన్సర్ ఎర్రర్‌ను అధికారులు గుర్తించారు. సిబ్బంది దిద్దుబాటు చర్యలు చేపట్టారు. కచ్చితమైన ఉష్ణోగ్రతల సమాచారం ఇచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం" అని మంత్రి తెలిపారు. ఈ రికార్డు ఉష్ణోగ్రతపై ఇటీవల ఐఎండీ డైరెక్టర్ జనరల్ ఎం.మహాపాత్ర స్పందించిన సంగతి తెలిసిందే. సెన్సర్ పనితీరును పరిశీలిస్తున్నట్లు అప్పుడు చెప్పారు. ఢిల్లీలో ఉష్ణోగ్రతలు కొలిచేందుకు 20 చోట్ల మానిటరింగ్ స్టేషన్లు ఏర్పాటుచేశామని, అందులో ముంగేశ్‌పుర్‌లో అత్యధికంగా 52.9 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు చూపించిందన్నారు. ఈ స్థాయిలో ఉష్ణోగ్రత ఇప్పటివరకు నమోదు కాలేదన్నారు. ఢిల్లీలో ఏర్పాటుచేసిన వాతావరణ కేంద్రాల్లో 14 చోట్ల ఉష్ణోగ్రతలు తగ్గాయని, కొన్నిచోట్ల 45-50 మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపారు. మిగతా వాటితో పోలిస్తే ముంగేశ్‌పుర్‌లో నమోదైన డేటా భిన్నంగా ఉందన్నారు. సెన్సర్‌లో సమస్యే అందుకు కారణమని తాజాగా వెల్లడైంది.

# పిన్నెల్లి నుంచి ప్రాణహాని ఉంది.. సుప్రీంను ఆశ్రయించిన బాధితుడు

అమరావతి: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాధితుడు, పాల్వాయి గేటు తెదేపా పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తనకు ప్రాణహాని ఉందని కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. పిన్నెల్లికి హైకోర్టు ఇచ్చిన అరెస్టు మినహాయింపు ఆదేశాలు రద్దు చేయాలని అందులో కోరాడు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో తనపై దాడి చేశారని వివరించాడు. కౌంటింగ్ రోజు కూడా హింసకు పాల్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నాడు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనపై శేషగిరిరావు మరో పిటిషన్ దాఖలు చేశాడు. ఆధారాలున్నా ఎమ్మెల్యే పేరు, అనుచరుల పేర్లు లేకుండా కేసు పెట్టారని.. గుర్తు తెలియని వ్యక్తులంటూ ఎమ్మెల్యేకు అనుకూలంగా వ్యవహరించారని పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఈ అంశాలన్నీ హైకోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ముందస్తు బెయిల్ ఇచ్చిందని వివరించాడు. తీవ్ర



ఘటనలైనా బెయిల్ మంజూరు ఆందోళన కలిగిస్తోందని.. మాచర్ల నియోజకవర్గంలో ప్రతిపక్షాలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదన్నాడు. శేషగిరి రావు దాఖలు చేసిన రెండు పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టనుంది.

# వారు తిరస్కరణ మోడ్‌లో ఉన్నారు: భాజపా

ఢిల్లీ: ఎగ్జిట్ పోల్స్‌అంచనాలపై వివిధ టీవీ ఛానెళ్లు పెట్టే చర్చా కార్యక్రమాల్లో పాల్గొనకూడదని కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసందే. దీనిపై భాజపా స్పందించింది. జూన్ 4న కూడా ఆ పార్టీ నేతలు తమ బంకర్లలో ఉండటం మంచిదని ఎద్దేవా చేసింది. ''తమ ముందు ఘోరపరాజయం ఉందని కాంగ్రెస్‌కు తెలిసిపోయింది. ఏ ముఖంతో ప్రజలు, మీడియాను ఎదుర్కొంటుంది? అందుకే ఎగ్జిట్ పోల్స్‌నుంచి పారిపోతోంది. ఎగ్జిట్ పోల్స్ కొత్తగా వస్తున్నవేమీ కాదు. వారికి ఓటమి గురించి ఏం మాట్లాడాలో అర్థంగాక, వాటిని బహిష్కరిస్తున్నారు. రాహుల్ గాంధీ ఆ పార్టీ పగ్గాలు తీసుకున్న దగ్గరి నుంచి వారు తిరస్కరణ మోడ్‌లో ఉన్నారు. భాజపా కూడా ఎన్నో పరాజయాలు చూసింది. కానీ ఎన్నడూ మీడియా, ఎగ్జిట్ పోల్స్‌ను బాయ్‌కాట్ చేయలేదు. ఆ పార్టీ నేతలకు నేనొక విషయం చెప్పాలనుకుంటున్నాను. పారిపోకుండా, ఓటమిని ఎదుర్కోండి. ఆత్మపరిశీలన చేసుకోండి" అని భాజపా అగ్రనేత అమిత్ షా సూచించారు. భాజపా నేత అమిత్ మాలవీయ స్పందిస్తూ.. ''ఏడో దశ పోలింగ్ సందర్భంగా కాంగ్రెస్ చేతులెత్తేసింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాల కంటే ఫలితాలు మరింత కఠినంగా ఉండే ఉండొచ్చు. కాబట్టి జూన్ 4న కూడా కాంగ్రెస్ నేతలు వారి బంకర్లలో ఉండటం మంచిదనుకుంటా" అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. శుక్రవారం పవన్ ఖేడా మాట్లాడుతూ.. ఎగ్జిట్ పోల్స్‌పై చర్చా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పాల్గొనబోదు. చర్చ ద్వారా ఏదోఒక కచ్చితమైన విషయాన్ని ప్రజలకు చేరవేయాలి. అందుకే జూన్ 4 తర్వాత జరిగే చర్చల్లో కాంగ్రెస్ పాల్గొంటుంది" అని చెప్పారు.

# 92 ఏళ్లలో తొలిసారి ఓటు.. వృద్ధుడి ఆనందం!



రాంచీ: ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది. కానీ, తనకు 92 ఏళ్లు వచ్చేవరకు అసలు పోలింగ్ కేంద్రం వైపు చూడని ఓ వ్యక్తి.. ఎట్టకేలకు జీవితంలో తొలిసారి ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆయనే ఝార్ఖండ్ లోని సాహిబ్‌గంజ్‌కు చెందిన ఖలీల్ అన్సారీ. దృష్టి లోపంతో బాధపడుతున్న ఆయన.. రాజ్‌మహల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధి మండ్రోలోని పదో నంబరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో మండ్రో పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఖలీల్ అన్సారీ తనకు ఓటు లేదని, ఇప్పటివరకు అసలు ఓటే వేయలేదని తెలిపారు. దీంతో వెంటనే ఆయన పేరును ఓటరు జాబితాలో చేర్చాలని ఝార్ఖండ్ ఎన్నికల ముఖ్య అధికారి (సీఈవో) రవికుమార్ ఆదేశించారు. ఈ క్రమంలోనే జిల్లా అధికారులు అన్సారీ వివరాలు నమోదు చేసుకున్నారు. 'మొట్టమొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది' అని ఓటేసిన అనంతరం అన్సారీ తెలిపారు. ఇదిలాఉండగా.. ఝార?ండ్‌లో మొత్తం 14 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. చివరిదశలో భాగంగా శనివారం మూడు పార్లమెంటు నియోజకవర్గాల్లో (దుమ్కా, రాజ్‌మహల్, గొడ్డా) పోలింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు మూడుచోట్ల కలిపి 46.80 శాతం ఓటింగ్ నమోదైంది.

# ఇండియా కూటమికి 295కు పైగా సీట్లు ఖాయం: ఖర్గే



ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఇండియా కూటమి 295కు పైగా సీట్లు గెలుచుకోనుందని ధీమా వ్యక్తం చేశారు. కూటమిలోని కీలక నేతలతో తన నివాసంలో భేటీ అయిన ఖర్గే ఎన్నికలపై చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ''లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 295కు పైగా స్థానాలు గెలుచుకుంటుంది. ఫలితాల్లోనూ ఇదే వెల్లడవుతుంది. మా కూటమిలోని నేతలు ప్రజల్లోకి వెళ్లి సర్వే నిర్వహించారు. వారితో రెండు గంటలకు పైగా చర్చలు జరిపాం. సర్వే ప్రకారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాం. ముఖ్యంగా కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అన్ని పార్టీలు తమ కార్యకర్తలకు సూచనలు ఇవ్వాలని నిర్ణయించాం. మేము ప్రజలకు వాస్తవాలను చెప్పాలనుకుంటున్నాం" అని ఖర్గే పేర్కొన్నారు. ఖర్గే నివాసంలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్, అరవింద్ కేజ్రీవాల్, రాఘవ్ చద్దా, చంపాయి సోరెన్ సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు. మరోవైపు.. చివరిదశలో భాగంగా రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండడంతో పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీ ఈ భేటీకి హాజరుకాలేకపోయినట్లు తెలుస్తోంది.

# ఓట్ల లెక్కింపు ముగిసిన మరుసటి రోజే..



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించలేదు. ఈ కేసులో మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలను ఎదుర్కొంటోన్న ఆయన ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు. బెయిల్ గడువు నేటితో ముగియనుంది. ఆదివారం నాడు ఆయన సరెండర్ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మధ్యంతర బెయిల్ గడువును మరో వారం రోజుల పాటు పొడిగించాలంటూ రోస్ అవెన్యూ న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేశారు అరవింద్ కేజ్రీవాల్. అనారోగ్య కారణాలను చూపారు. ఆరోగ్యం బాగుండట్లేదని, షుగర్‌తో బాధపడుతున్నట్లు ఈ మధ్యంతన పిటీషన్‌లో పేర్కొన్నారు. మొత్తం రెండు పిటీషన్లను దాఖలు చేశారు అరవింద్ కేజ్రీవాల్. ఒకటి- రెగ్యులర్ బెయిల్‌కు సంబంధించినది. మరొకటి అనారోగ్య కారణాలతో కనీసం ఏడు రోజుల పాటు మధ్యంతర బెయిల్ గడువును పొడిగించలంటూ రెండో పిటీషన్ వేశారు వీటిపై రోస్ అవెన్యూ న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ కావేరి బవేజా వాదనలను విన్నారు. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలను వినిపించారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, దీనిపై మరింత లోతుగా దర్యాప్తు సాగించాల్సి ఉందని అన్నారు. ఇప్పటివరకు చేపట్టిన విచారణ సందర్భంగా ఆయన ఎలాంటి సమాచారాన్ని కూడా వెల్లడించలేదని, పైగా దర్యాప్తును తప్పుదోవ పట్టించేలా వ్యవహరించారని అన్నారు. ఈ వాదనలు నేటితో ముగిశాయి. రెగ్యులర్ బెయిల్, మధ్యంతర బెయిల్ పిటీషన్లపై న్యాయమూర్తి జస్టిస్ కావేరి బవేజా తన తీర్పును రిజర్వ్ చేశారు. జూన్ 5వ తేదీన వీటిపై తీర్పును వెలువడించనున్నారు. ఓట్ల లెక్కింపు ఈ నెల 4వ తేదీన ముగుస్తుంది. ఆ మరుసటి రోజే కేజ్రీవాల్ బెయిల్ భవితవ్యం ఏమిటనేది ఢిల్లీ రోస్ అవెన్యూ న్యాయస్థానం నిర్ధారిస్తుంది.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## గుట్టలుగా... అవినీతి కట్టలు

ఆరు కౌంటింగ్ మిషన్లు... పదుల కొద్దీ సిబ్బంది... 12 గంటల పైగా లెక్కింపు... 32 కోట్లకు పైగా విలువైన నగదు... దాదాపు అన్నీ అయిదొందల నోట్లు. జార?ండ్ రాజధాని రాంచీలోని గాడీఖానా చౌక్‌లోని ఆ చిన్న రెండు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్‌లో అంత పెద్ద మొత్తం, పెద్ద పెద్ద సంచీల కొద్దీ నోట్ల కట్టలు ఉంటాయని ఎవరూ ఊహించరు.రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో పేరుకుపోయిన అవినీతికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోమవారం నాటి సోదాల్లో ఎదురైన దృశ్యాలే కళ్ళుచెదిరే సాక్ష్యాలు. సదరు శాఖ మంత్రి గారి వ్యక్తిగత కార్యదర్శి ఇంట, ఆ కార్యదర్శికి పనివాడి ఫ్లాట్‌లో, ఇతరుల వద్ద సోదాల్లో మొత్తం కలిపి రూ. 35 కోట్ల పైనే బయటపడేసరికి అంతా అవాక్కయ్యారు.అంతలేసి ధనం లెక్కాపత్రం లేకుండా ఎవరింట్లోనైనా ఉందంటే, అది అక్రమధనం కాక మరేమిటి? 'ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్' (పీఎంఎల్ఏ) కింద వారిద్దరినీ అరెస్ట్ చేశారు. ఇక, మంగ ళవారం రాంచీలో మరో 5 చోట్ల సోదాలు జరిపితే, ఓ కాంట్రాక్టర్ వద్ద 1.5 కోట్లు దొరికాయి. పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార?ండ్... ఇలా ప్రాంతాలు, ప్రభుత్వాలు ఏవైనా సోదా చేస్తే చాలు... నల్లధనం విశ్వరూపం గుట్టల కొద్దీ కట్టల రూపంలో సాక్షాత్కరిస్తున్న తీరు ఆందోళనకరం.జార?ండ్ గ్రామీణాభివృద్ధి శాఖలో పై నుంచి కింద దాకా సమస్తం అవినీతిమయమేనని ఈడీ మాట. తీగ లాగితే డొంకంతా కదలడానికి తాజా కేసు ఉదాహరణ. గత ఏడాది ఫిబ్రవరిలో ఆ రాష్ట్రగ్రామీణాభివృద్ధి శాఖలో ఛీఫ్ ఇంజనీర్ వీరేంద్రరామ్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. కేవలం పదివేల రూపాయల లంచం తీసుకున్నందుకు జరిగిన ఆ అరెస్టు కథ చివరకు అనూహ్యంగా ఇంత పెద్ద కరెన్సీ గుట్టు విప్పింది. ప్రభుత్వ అధికార యంత్రాంగంలో చిన్నస్థాయిలోనే ఉన్నప్పటికీ, అవినీతి పరులైన ఉద్యోగులు నిఘా సంస్థల కంటబడకుండా తమ అక్రమార్జనను ఎలా తరలిస్తున్నదీ వీరేంద్రరామ్ విచారణలో తెలిసింది.సంక్లిష్టమైన అవినీతి వ్యవస్థలో తాను, తన లాంటి అధికారుల కోటరీ ఎలా భాగమైనదీ, టెండర్ల ప్రక్రియ సందర్భంగా లంచం సొమ్మును వివిధ మార్గాల్లో తరలించే పద్ధతీ ఆయన బయటపెట్టారు. ఆ వివరాలకు తగ్గట్లే... గ్రామీణాభివృద్ధి శాఖలో విస్తృతంగా అవినీతి సాగుతోందని గ్రహించిన ఈడీ తగిన చర్య చేపట్టాల్సిందిగా గత ఏడాది మేలోనే రాష్ట్ర సర్కారుకు గోప్యంగా లేఖ రాసింది. దానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పెద్దగా స్పందించలేదు. పైగా, నిఘా నీడలోని అవినీతి అధికారుల చేతిలోనే ఆ లేఖ పడడం విడ్డూరం.తిరుగులేని సాక్ష్యాధారాలు లభించడంతో గ్రామీణాభివృద్ధి మంత్రి ఆలంగిర్ ఆలమ్ వ్యక్తిగత కార్యదర్శి సంజీవ్‌లాల్ సహా పలువురు కీలక అనుమానితులపై ఈ సోమవారం ఈడీ దాడులు జరిపింది. కాంట్రాక్టులు ఇస్తూ అవినీతి ముఠాలో కీలకంగా వ్యవహరిస్తూ, లాల్ కోట్లు కూడ బెట్టారట. లాల్ పనివాడి ఇంట్లో ఏకంగా రూ. 32 కోట్ల పైగా డబ్బు గుట్టలుగా దొరకడంతో వ్యవహారం సంచలనమైంది. ఇదికాక, మరో వ్యక్తి ఇంట్లో మరో 3 కోట్లు దొరికిందంటే, అక్కడి ప్రభుత్వ శాఖలో ఏ స్థాయిలో అక్రమాలు, అవినీతి రాజ్యమేలుతున్నాయో అర్థమవుతోంది.ఈడీ దాడుల్లో లభించిన దస్తావేజులను బట్టి ముందుగా ఊహించిట్టే ఇందులో మంత్రి గారి హస్తం ఉండనే ఉందని రుజువవుతోంది. ఆయన మెడకు ఉచ్చు బిగుస్తోంది. జార?ండ్‌లోని పాకూర్ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన డెబ్బై ఏళ్ళ ఈ సీనియర్ కాంగ్రెస్ నేతను ఈడీ ప్రశ్నించడమే ఇక బాకీ. పనివాడినీ, అతని ఇంటిని అవినీతి సొమ్ముకు గిడ్డంగిగా మార్చిన వ్యక్తిగత కార్యదర్శినీ అరెస్ట్ చేసినా అమాత్యవర్యులు అదరక, బెదరక అమాయకత్వం ప్రకటిస్తుండడం విడ్డూరం.జార?ండ్‌లోని చంపాయ్ సోరెన్ ప్రభుత్వంపై పడ్డ ఈ అవినీతి మచ్చ ఎన్నికల ప్రచారంలో బీజేపీకి బాగా అంది వస్తోంది. కాంగ్రెస్‌కు పెద్దదిక్కయిన గాంధీ కుటుంబానికి సన్నిహితులైన వారి ఇళ్ళల్లోనే గతంలోనూ, మళ్ళీ ఇప్పుడూ... ఇంత భారీగా అక్రమ ధనం లభించడాన్ని వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో మోదీ ప్రస్తావిస్తున్నారు. అవినీతిని ఆపడానికి తాను ప్రయత్నిస్తుంటే, కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తమను విమర్శిస్తున్నాయని ఆయన వాదన. కాగా, ఇదంతా ప్రత్యర్థులే లక్ష్యంగా మోదీ సర్కార్ సాగిస్తున్న దర్యాప్తు సంస్థల దుర్వినియోగమని ప్రతిపక్ష కూటమి ఆరోపణ.గత డిసెంబర్‌లో జార?ండ్ కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూకు చెందిన ఒడిశా మద్యం డిస్టిలరీల్లో ఆదాయపు పన్ను శాఖ సోదాలు జరిపితే, కనివిని ఎరుగని రీతిలో రూ. 350 కోట్ల పైగా మొత్తం దొరికిన సంగతి తెలిసిందే. పరస్పర ఆరోపణలెలా ఉన్నా, ఈ ఘటనలన్నీ ప్రమాదకరమైన పరిణామాన్ని సూచిస్తు న్నాయి. అక్రమధనంపై దీర్ఘకాలంగా దేశవ్యాప్త ఉద్యమం జరుగుతూనే ఉంది. దర్యాప్తు సంస్థలు చురుగ్గానే ఉన్నాయి. అయినా సమస్య తీరకపోగా, కొత్తవి బయటపడడం పెను సవాలు.అవినీతిని అంతం చేసి, అక్రమధనాన్ని అందరికీ పంచిపెడతామంటూ ప్రగల్భాలు పలికిన నేతలు గత పదేళ్ళుగా గద్దె మీదే ఉన్నారు. అవినీతి, కుటుంబ పాలనపై పోరాటమని చెబుతూనే వస్తున్నారు. ఫలితం శూన్యం. పెద్దనోట్ల రద్దు లాంటివి ఎంత విఫలయత్నాలో అర్థమవుతూనే ఉంది. ఈడీ, ఐటీ, సీబీఐ కేసుల్లో నిందితులైన నేతలు సైతం జెండా మార్చి, కాషాయం కప్పుకుంటే పరమ పునీతులైపోతున్న పరిస్థితులూ చూస్తున్నాం.ఏలికల చేతుల్లో ఏజెన్సీలు, పీఎంఎల్ఏ లాంటి అసమంజస కఠిన చట్టాలున్నా సమస్య తీరకపోవడానికి కారణమేమిటో ఆలోచించాలి. ఇవాళ వ్యాపారం, రాజకీయాలు, సమాజం ఏ స్థితికి చేరాయో గ్రహించాలి. నేతలు, అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై ఒకరి కోసం ఒకరు నడిచే తీరు దేశానికి క్షేమం కాదు. ఎన్నికల వేళ ఈ అక్రమధనం పెనుసమస్య. దాని పర్యవసానాలు ఎన్నికలపైనే కాదు, ఆ తర్వాతా ఉంటాయని విస్మరించరాదు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తీవ్రం

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 01 : జిల్లాలో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించాలని ప్రయత్నిస్తే వారిపై తీసుకునే చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. శనివారం ఎస్పీ చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఎన్నికల పోలింగ్ సమయంలో, తదనంతరం చోటుచేసుకున్న వివిధ ఘటనలపై చీరాల నియోజకవర్గంలో నమోదైన కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించడానికి, ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా చీరాల నియోజకవర్గంలో తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు గురించి, నియోజకవర్గ పోలీస్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో ఆరోజు జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈరోజు నుండి జూన్ 5వ తేదీ వరకు సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలలో పోలీస్ పికెట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పెట్రోలింగ్ పార్టీల ద్వారా నిరంతరం గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు.




ఎన్నికల కౌంటింగ్ సమయంలో చీరాల పట్టణం పై ప్రత్యేకంగా నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఆ రోజు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జూన్ 3 నుండి 5 తేదీల వరకు ఎక్కడా ఎవరు ఒకేచోట చేరరాదని, రాజకీయ పార్టీ కార్యాలయాలు, అభ్యర్థుల గృహాలు, కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్ లు తదితర ప్రదేశాలలో ఎవరు చేరవద్దని సూచించారు. చీరాల పట్టణంలో రెండు డ్రోన్ లతో నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఎక్కడైనా ఒకేచోట చేరి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందన్నారు. చీరాల పట్టణంలో పాత నేరస్తులు, రౌడీషీటర్ ల కదలికలు ఎక్కువగా ఉన్నాయని, వారిపై నిరంతరం నిఘా ఉంచామని, వారు కౌంటింగ్ రోజు, కౌంటింగ్ ముందు రోజు, తరువాత రోజు బయట సంచరిస్తే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించాలని ప్రయతించే వారిపై తీసుకునే చర్యలు తీవ్రంగా వుంటాయని, దాని పర్యవసానాలు జీవితాంతం వారు అనుభవించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల రోజు ఆ తర్వాత జరిగిన ఘర్షణలలో పాల్గొన్న వారిపై రౌడీ షీట్స్ తెరవడం జరిగిందని, వారు మరల ఏవైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలలో, ఘర్షణలలో పాల్గొంటే అట్టివారిని జిల్లా బహిష్కరణ విధిస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, దానికి అనుగుణంగా తగిన భద్రత చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని, ప్రతి ఒక్కరు పోలీస్ సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ బి.ప్రసాద్, చీరాల నియోజకవర్గం పరిధిలోని సిఐ లు, ఎస్.ఐ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల నిర్వహణ గ్రాంట్ ను సకాలంలో చెల్లించాలి

రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) జూన్ 01 : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా శాఖ అభ్యాస వర్గ కార్యక్రమం ఈరోజున రాయచోటలోని స్థానిక వైవి నాగిరెడ్డి డిగ్రీ కళాశాల యందు జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పాఠశాల నిర్వహణ గ్రాండ్ ను విడుదల చేయకపోవడం వల్ల పాఠశాల నిర్వహణ చాలా కష్టతరంగా మారిందని తద్వారా నాణ్యమైన విద్య విద్యార్థులు అందడానికి ప్రభుత్వం ఆశించిన రీతిలో అందదని అన్నారు కావున వెంటనే గత రెండు సంవత్సరాల బకాయిలను అదే విధంగా రాబోయే విద్యా సంవత్సరం యొక్క గ్రాంట్ ను విడుదల చేసి పాఠశాలల సజావుగా జరిగే లాగున ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు పరశురాంమరియు జిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను సకాలంలో పాఠశాల స్థాయికి చేరే లా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. నాగేశ్వరరావు మరియు దివాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె రమణారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ పెండింగ్లో ఉన్న అమౌంట్ను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి బాలాజీ,జిల్లా కోశాధికారి శివశంకర్ జిల్లా మీడియా




ఇన్చార్జ్ కే వెంకటేశ్వర్లు జిల్లా కార్యాలయ ప్రముఖ ఏ .రెడ్డి ప్రసాద్, జిల్లా మహిళా కన్వీనర్ సుశీల జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవేణి, కవిత, సేవా కన్వీనర్ ఎం మల్లయ్య మరియు వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ కు నాణ్యమైన విత్తనకాయలనే అందజేస్తున్నాం

## వ్యవసాయ అధికారి మోహన్ కుమార్



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 01 : ఈ ఏడాది ఖరీఫ్ కు నాన్యమైన విత్తనకాయలను రైతు లకు అందజేస్తున్నామని మండల ఏ ఓ మోహన్ కుమార్ పేర్కొన్నారు. మండలంలో పెద్దకురప్పల్లె, ఆర్ న డింపల్లె, చెంబకూరు సచివాలయం లలో రైతులకు విత్తనకాయలు పంపిణీ చేశారు. పాస్ బుక్ కలిగిన ప్రతి రైతుకు వేరు శెనగ విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులలో పాల్గొనని ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్ నిలిపివేయాలనుకోవడం అన్యాయం

## యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా



రాయల్ జర్నలిజం ( చింతకొమ్మదిన్నె ) జూన్ 1 : గతనెల మే 13, వి తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనని ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు కోత పెట్టడానికి సిద్ధపడటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాళెం మహేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో సూపరింటెండెంట్ సురేష్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా జరగటానికి ఉపాధ్యాయులంతా సమిష్టిగా పని చేశారని అధికారులు గుర్తించాలని కోరారు. గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల కంటే ఈ ఎన్నికలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించిన రెమ్యూనరేషన్ కూడా రకరకాలుగా చెల్లించారన్నారు. ఉపాధ్యాయులకు చెల్లించిన రెమ్యునరేషన్ తేడాలపై అధికారులు స్పందించలేదన్నారు. ఎన్నికల విధులకు హాజరు కాలేకపోయిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తమ ఆరోగ్య సమస్యలపై, ఇంట్లో తల్లిదండ్రుల ఆరోగ్య పరిస్థితులు అలాగే వారి పిల్లల ఆరోగ్య పరిస్థితుల కారణంగా హాజరు కాలేదని, వారికి ఇంక్రిమెంట్లు కట్ చేయాలని భావిస్తున్న అధికారుల వైఖరి సరికాదన్నారు. జిల్లాలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు రెండు రోజులు అహర్నిశలు పనిచేసి జయప్రదం చేశారన్నది వాస్తవం.వారందరికీ అభినందనలు తెలియజేయాల్సిన అధికారులు రకరకాల ఆరోగ్య సమస్యలపై పాల్గొనని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం కోసం సిద్ధపడటాన్ని విరమించుకోవాలని కోరారు. ఇది మొదటి తప్పుగా భావించి భవిష్యత్తులో పాల్గొనకపోతే తీవ్రమైన దండన ఉంటుందని హెచ్చరించలన్నారు. అందుకోసం అధికారులు సహృదయంతో వారిపై చర్యలు తీసుకోవటాన్ని విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, నాయకులు సుబ్బారావు, వీరనారాయణ, విశ్వనాధ్,గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# పంగులూరిలోముగిసిన ఖో.ఖో శిక్షణ శిబిరం



రాయల్ జర్నలిజం ( జే పంగులూరు) జూన్ 1 : ఖో ఖో ఖిల్లాగా ఖ్యాతిగాంచిన జే పంగులూరులోని ఎస్ ఆర్ ఆర్ అకాడమీ నిర్వహిస్తున్న 252వ ఖో ఖో శిక్షణ శిబిరం శుక్రవారం తో ముగిసింది ఈ నెల ఒకటో తేదీ నుంచి ఎం ఎం ఎస్ ఆర్ అండ్ బి ఎస్ ఎం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి 75 మంది క్రీడాకారులు శిక్షణ పొందారు దీనికి కాను రమాదేవి 1,50, లక్షల వరకు ఖర్చు అయిందని పూర్వక్రీడాకారులు బొప్పూడి హరిబాబు (అమెరికా) ఐ సోమశేఖర్ రెడ్డి ( సచివాలయం )శ్రీనివాస్ రెడ్డి. (పి ఈ టి) మేక వెంకటేశ్వర్లు శిక్షణ (పి ఈ టి )కుక్కపల్లి వెంకట్రావు ( సీఐ) లో ఆర్థిక సహకారం అందించారు. 45 మంది బాలురులకు ఎస్ఆర్ఆర్ స్టోర్ తరపున నాయువది ఎం ఉషారాణి క్రీడా దుస్తులు అందించారు శిక్షకులుగా జొన్నలగడ్డ పౌలు (డి ఎస్ ఏ) బాపట్ల వ్యవహరించారు పూర్తివివరాలను రాష్ట్ర ఖో ఖో కార్యదర్శి/కళాశాల పి డి మేకల సీతా రామి రెడ్డి వెల్లడించారు.

# శింగనమలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు శిక్షణ కార్యక్రమం



రాయల్ జర్నలిజం ( శింగనమల ) జూన్ 01 :శింగనమల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం. శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ న్వాహకులకు మండల విద్యాధికారి నరసింహారాలు, శివ ప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధ్యాపాధ్యాయురాలు సుజాతమ్మ ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమలో రాష్ట్ర స్మాయిలో శిక్షణ పొందిన పద్మావతి శిక్షణను కొనసాగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు సౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. కావున విద్యారులకు నాణ్యమైన భోజనాన్ని, మెనూ ప్రకారం. పరిశుభ్రత పాటించాలని, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తెలిపారు. ఈ శిక్షణలో శింగనమల మండలంలోని 50 పాఠశాలల వంట ఏజెన్సీలు పాల్గొన్నారు. వంట ఏజెన్సీలకు వంటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వాటి బహుమతులు అందించారు. తెలిపారు. ఈ కార్యక్రమములో మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయురాలు విద్యాశాఖాధికారి సిబ్బంది. మండల వంట ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సిద్ధం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 01 : ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రకటించారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ కలిసి శనివారం పరిశీలించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూముల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. అధికారులు, పోటీలో ఉండే అభ్యర్థులు, వారి ఏజెంట్లు లోపలికి వెళ్లే మార్గాలకు సూచిక బోర్డులు స్పష్టంగా ఉండేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈసిఐ మార్గదర్శకాల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలు సంసిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. ఈ నెల నాలుగో తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనున్నందున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో 14 ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఉండగా, 12 కేంద్రాలలో ఈవీఎం యంత్రాలు, మిగిలిన రెండు కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తామన్నారు. అఫీషియల్ కమ్యూనికేషన్, పబ్లిక్ కమ్యూనికేషన్, మీడియా సెంటర్ లను ఏర్పాటు చేశామన్నారు. కళాశాల ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల లోపు వాహనాలకు అనుమతి లేనందున అందరూ నడిచి రావాల్సి ఉంటుందన్నారు. వాహనాలకు పార్కింగ్ జోన్ సిద్ధం చేశామన్నారు. బ్యారికేడ్లు ఏర్పాటు వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైసులు లోపలికి అనుమతి ంచేది లేదని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది ఉదయం 5 గంటలకు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, ఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# కేటాయించిన పార్కింగ్ స్థలాలను మాత్రమే వినియోగించుకోవాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 01 : పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు వారికి కేటాయించిన ప్రదేశలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. ఎన్నికల కౌంటింగ్ రోజు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్దకు వచ్చు వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, ఉద్యోగస్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి సిద్ధం చేసిన అనువైన పార్కింగ్ స్థలాలను శనివారం జిల్లా ఎస్పీ పరిశీలించి, ప్రతి పార్కింగ్ ప్రదేశలలో ఏవరి వాహనం, ఏ పార్కింగ్ ప్రదేశంలోకి వెళ్ళాలో అర్థమైయే విధంగా సూచిక బోర్డు లు, ఫ్లాక్సీలు ఏర్పాటు చెయ్యాలని, వాహనాలను వరుసక్రమంలో పార్కింగ్ చేయించడానికి తగిన సిబ్బందిని నియమించాలని, ఆ ప్రదేశాలలో తీసుకోవలసిన ఇతర భద్రతాపరమైన చర్యలు గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ రోజు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్దకు వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు, వివిధ పార్టీల అభ్యర్థులకు, ప్రభుత్వ ఉద్యోగుల వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి అనువైన స్థలాలను సిద్ధం చేసి ఉంచడం జరిగిందన్నారు. ఎవరికి కేటాయించిన ప్రదేశంలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని ఎస్పి గారు తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రవేశ ద్వారానికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన బ్యారిగేట్స్ వద్ద అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహించడానికి వచ్చే ప్రభుత్వ ఉద్యోగులు వారి వాహనం నుంచి దిగి కౌంటింగ్ కేంద్రాలలోకి వెళ్ళాలని, వారు వచ్చిన వాహనాన్ని వారికి సూచించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రానికి వచ్చు అభ్యర్థులందరి వాహనాలను కమ్మ జనసేవ సమితి(కమ్మ కళ్యాణమండపం) ప్రక్కన, దాని ఎదురుగా ఉన్న రెండు ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలయునన్నారు. కౌంటింగ్



కేంద్రానికి వచ్చు అధికారులుకు, సిబ్బందికి (పోలీసు, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ అధికారులు) విలియంబూత్ కాలేజీ వద్ద పార్కింగ్ ప్రదేశం కేటాయించడం జరిగిందన్నారు. పర్చూరు, చీరాల, అద్దంకి వైపు నుండి వచ్చు టిడిపి, మిత్ర పక్షాల ఏజెంట్ లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు చీరాల రోడ్డులోని వై-జంక్షన్ సమీపంలో రాయల్ మెరైన్ వద్ద వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. పర్చూరు, చీరాల, అద్దంకి వైపు నుండి వచ్చు వై.యస్.ఆర్.సి.పీ పార్టీ ఏజెంట్లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు వెదుళ్ళపల్లి బ్రిడ్జ్ వద్ద గల బదిరుల పాఠశాలలో గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా పర్చూరు, చీరాల, అద్దంకి వైపు నుండి వచ్చు కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు చీరాల రోడ్డు లోని వై- జంక్షన్ వద్ద రాయల్ మెరైన్ కంపెనీ ఎదురుగా గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు టిడిపి, మిత్ర పక్షాల ఏజెంట్ లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు బి.ఇ.సి కాలేజీ వెనుక వైపు సుబ్బారెడ్డి పాలెం రోడ్ వద్ద గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు వై.యస్.ఆర్.సి.పీ పార్టీ ఏజెంట్లకు ఎన్.హెచ్ 216 నుండి నాగేంద్రపురం వెళ్ళే రోడ్డు ప్రక్కన గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు బి.ఇ.సి కళాశాల వెనుక వైపు సుబ్బారెడ్డి పాలెం రోడ్ ప్రక్కన గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలపై వచ్చే అధికారులు, ఎజెంట్ లు అందరూ బి.ఇ.సి కళాశాల పక్కన 100 మీటర్ల పరిధి నుండి 200 మీటర్ల వరకు ఉన్న రోడ్డు మార్జిన్ లో పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించడానికి వచ్చే ఉద్యోగస్తులు తప్ప ఇతరులు ఎవరిని కౌంటింగ్ జరిగే కళాశాల పరిసరాలలోకి అనుమతి లేదని, ఒక వేళ అభ్యర్థులు, ఏజంట్లుతో పాటు ఇతరులు ఎవరైన వచ్చిన వారిని పంపించివేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల కౌంటింగ్ రోజు కళాశాల చుట్టు 2 కిమీ పరిధిని రెడ్ జోన్ గా పరిగణించడంతో పాటు బాపట్ల పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది, అంతేకాకుండా బాపట్ల పట్టణంలో పూర్తి నిఘా ఉంచుట నిమిత్తం రెండు డ్రోన్లను ఎగురవేయ్యడం జరుగుతుందని, వాటి ద్వారా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎవరైనా వున్న, పట్టణంలో ఎక్కడైనా ప్రజలు సమూహంగా చేరిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కనుక సాధారణ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు వారివారి ఇంటివద్దనే ఉండి ప్రసారమాధ్యమాల ద్వారా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను వీక్షించాలని, కౌంటింగ్ కేంద్రల పరిసరాల వద్దకు రావద్దని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాపట్ల డిఎస్పి మురళీకృష్ణ, బాపట్ల రూరల్ సీఐ శ్రీహరి, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 01 : కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, అభిషిక్త్ కిషోర్ అధికారులకు సూచించారు.

శనివారం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగే ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీ జరిగే ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఏర్పాటు పగడ్బందీగా ఉండాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రం నందు బ్యారికెడింగు పటిష్టంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం 12 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి కౌంటింగ్ హాలులో 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కొరకు ప్రతి టేబుల్ కు ఒక ఏఆర్ఓ, ఒక సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. ఈవీఎం కౌంటింగ్ సంబంధించి ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది ఉంటారని ఇందులో ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బంది కౌంటింగ్ రోజు ఉదయం 5 గంటలకు కౌంటింగ్ కేంద్రానికి చేరుకుని తమకు కేటాయించిన కౌంటింగ్ సెంటర్ కు వెళ్లి రిటర్నింగ్ అధికారికి రిపోర్ట్ చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. ఎన్నికల పరిశీలకులకు అవసరమైన గదులను ఏర్పాటు చేసి అబ్జర్వర్ రూములో టీవీ ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ కోర్టు పరిసర ప్రాంతాలు పరిశుద్ధంగా ఉంచాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నిరంతరాయంగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవో రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4 నాటి ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లు పూర్తి

## – జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత , ఎస్పి జగదీష్

రాజమహేంద్రవరం, ,జూన్ 1(రాయల్ జర్నలిజం):సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే13 జిల్లాలో అత్యంత ప్రసాంతంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఇందుకు సహకరించిన ప్రజలకు మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలను వ్యక్తం చేస్తూ అదే రీతిలో జూన్ 4 వ తేదీ మంగళవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకారాన్ని అందించి కౌంటింగ్ ప్రక్రియని విజయవంతం చేద్దామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత, ఎస్పీ పి. జగదీష్ లు తెలియ చేశారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ మాధవీలత , ఎస్పి పి. జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ లు పాత్రికేయులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె . మాధవీలత మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా జూన్ 4 మంగళవారం రోజున చేపట్టనున్న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాటు చేసామన్నారు. నన్నయ్య యూనివర్సిటీలోని కౌంటింగ్ కేంద్రం లోకి కౌంటింగ్ సిబ్బంది, ఎన్నికల కమిషన్ గుర్తింపు కార్డులు జారీ చేసిన వారిని, ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయ్యే ఎన్నికల సిబ్బంది, అభ్యర్థులను, ఎన్నికల ఏజెంట్స్, కౌంటింగ్ ఏజెంట్స్ లని మాత్రమే అనుమతించడం జరుగుతుందని తెలిపారు. నియోజక వర్గాల వారీగా గుర్తింపు కలర్ కోడ్ ఇస్తూ వారిని తప్ప ఆయా నియోజక వర్గాల కౌంటింగ్ హాల్‌లోకి ఇతర వ్యక్తులను అనుమతించడం జరగదన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందికి టేబుల్సు కేటాయింపు ఉంటుందన్నారు. కౌంటిగ్ ఏజెట్లు వారి కేయాటించిన నియోజవర్గం కౌంటిగ్ హాల్ నుంచి కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు బయటకు వెళ్లే వీలులేదన్నారు. ఈవిఎమ్ , పోస్టల్ బ్యాలెట్, ఈటిపిబిఎస్ ఓట్లు లెక్కింపు అనుగుణంగా చర్యలు తీసుకోవడం లో భాగంగా ఈవిఎమ్ ఓట్ల కోసం పిసి పరిధిలో 98 టేబుల్స్ 116 రౌండ్స్ , ఏసి పరిధిలో 98 టేబుల్స్ 116 రౌండ్స్, ఈటిపీబిఎస్, పోస్టల్ బ్యాలెట్ కోసం 18 టేబుల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంటు నియోజక వర్గాలకు చెందిన ఓట్లు లెక్కింపు కోసం సహాయ రిటర్నింగ్ అధికారులు 7 గురు, కౌంటింగ్ సూపర్వైజర్ లు 119, సహాయకులు 126 , సూక్ష్మ పరిశీలకులు 140 , ఇతర సిబ్బంది 119 మంది చొప్పున విడివిడిగా నియమించినట్లు తెలిపారు. వివిధ




స్థాయిల్లో సుమారు 2500 మంది సిబ్బందిని కౌంటింగ్ ప్రక్రియలో నియమించామన్నారు. మొత్తం 17 కౌంటింగ్ సెంటర్లను ఏర్పాటు చేసామన్నారు. ఇందులో 7 అసెంబ్లీ, 7 పార్లమెంట్ కాగా 3 పోస్టల్ బ్యాలేట్ (ఒకటి పార్లమెంట్ రెండు అసెంబ్లీ) కుసంబందించినవి అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని, అందులో భాగంగా రాజమండ్రి పార్లమెంట్ రాజమండ్రి సిటీ అసెంబ్లీ, రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పరిదిలో ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, ఈవీయంలు లెక్కింపు సమాంతర సమయంలో ఉంటుందన్నారు. కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు, అనపర్తి, రాజానగరం నియోజకవర్గాల్లోని కౌంటింగ్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉదయం 8 గంటలకు, ఈవీయం ఓట్ల లెక్కింపు ఉదయం8.30 గంటలకు ప్రారంబించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో బాణ సంచా విజయోత్సవ ర్యాలీలు, సమావేశల పై జూన్ 6 వ తేదీ వరకు నిషేదిత ఉత్తర్వులు అమల్లో ఉన్నాయని అటువంటి కార్యక్రమాలకు ఎవరూ పాల్పడవద్దని జిల్లా ఎన్నికల అధికారి డా. మాధవీలత విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా ఎటువంటి కవ్వింపులకు అనవసరంగా రెచ్చగొట్టే చర్యలకు ఎవరూ పాల్పడవద్దని, ఎటువంటి చట్టవిరుద్ధమైన వ్యతిరేక ప్రకటనలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే అటువంటి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొవ్వూరు నియోజకవర్గం 13 రౌండ్లు మధ్యాహ్నం 12.40కు, రాజమండ్రి రూరల్ మధ్యాహ్నం 2.30 గంటలకు ఫలితాలను ప్రకటించే విధంగా కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ, నన్నయ్య యూనివర్సిటీ కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. యూనివర్సిటీ ఆవరణలో ఒక కీలో మీటరు పరిధిలో 144 సెక్షన్ , 30 పోలిస్ యాక్ట్ అమలులో ఉన్నట్లు తెలిపారు. జూన్ 6 వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఎటువంటి హింసాత్మకమైన సంఘటనలకు పాల్పడటం, ప్రేరేపించడం గాని చేస్తే అటువంటి వారిపై చట్టమైన చర్యలు తీసుకొని బైండవర్ కేసులు నమోందు చేస్తామన్నారు. ఇప్పటి వరకు 130 మంది పై కేసులు నమోదు చేసామన్నారు. ప్రతి ఐదేళ్ళకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల సమయంలో అటువంటి వారిని ముందస్తు జాగ్రత్తగా అరెస్టు చేయడం జరుగుతుందని, ఇంటువంటి సంఘటనలకు ఎవరు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. సుమారు 1500 మంది భద్రతా సిబ్బంది ఎన్నికల విదుల్లో పాల్గొన్నారని, మరో రెండు కేంద్ర బలగాలు జిల్లాకు రానున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు సమస్యాత్మకమైన 162 గ్రామాలను గుర్తించామని ఆయా ప్రాంతాల్లో నిఘా పెంచడంతో పాటుల డ్రోన్ కేమారాలు ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలో సుమారు 2.5 కిలోమీటర్ల మేర నో- డ్రోన్ ఫ్లై ఏరియా ప్రకటించామన్నారు. ఎగ్జిట్ పోల్స్ నేపద్యంలో సమూహాలు గా ఏర్పడటం గాని ర్యాలీలు నిర్వహించడం గాని, బాణా సంచా కాల్చడం గాని, సమాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు, వాఖ్యలు చేయడం వంటివి చట్టవిరుద్ద కార్యకలాపాలుగా నిర్ధారణ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. నన్నయ్య యూనివర్సిటీ మార్గంలో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తున్నామని ఎస్పీ పి. జగదీష్ తెలిపారు. రాజమండ్రి వైపు నుండి వచ్చు అన్నీ రాజకీయ పార్టీల కౌంటింగ్ ఏజెంట్ లు దివాన్ చెరువు వద్ద గల ఫ్రూట్ మార్కెట్ సమీపంలోన్ డీవీబి రాజు చెందిన ఖాళీ స్థలములలో వారి వాహనములను పార్కింగ్ చేసుకోవాలని, రాజానగరం వైపు నుండి వచ్చు అన్నీ రాజకీయ పార్టీల కౌంటింగ్ ఏజెంట్ లు రాజానగరం దుర్గమ్మ గుడి జంక్షన్ దగ్గర గల ఖాళీ స్థలములలో వారి వాహనములను పార్కింగ్ చేసుకోవాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది, మీడియా వారికి గైట్ కళాశాల ఆవరణలో పార్కింగ్ స్థలాలను కేటాయించామన్నారు.,

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

- జై హనుమాన్ జై శ్రీరామ్ అంటూ మారుమోగిన ఆలయాలు
- ఆలయాలలో కిటకిటలాడిన భక్తులు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 01 : రామ సముద్రం మండలంలోని పలు గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అరికెల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నందు హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. పరమట సింహద్వారం నందు దక్షిణం వైపు స్వామి వారి మోహాన్ని చూపుతూ భక్తులకు దర్శనమిచ్చే ఆలయాలు అరుదుగా ఉంటాయని తెలిపారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయం కంటి చూపు దీర్ఘకాలిక వ్యాధుల తో బాధపడుతున్న నాగ దోషం కుజదోషం ఉన్నటువంటి వారు ఇక్కడ స్వామి వారిని ఆరాధిస్తే వారి కష్టాలు వైదొలగతాయని భక్తులకు నమ్మకం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామికి ఉదయాన్నే ఆలయ అర్చకులు రాజా స్వామి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశేషాలు అలంకరణ చేసి భక్తులకు దశన భాగ్యం కల్పించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారాలు తీరారు. అనంతరం మహా మంగళహారతి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. గ్రామంలోని దాదాపు 50 మంది యువకులు శ్రీ వీరాంజనేయ స్వామి మాలధారణ చేశారు. 41 రోజులు స్వామివారిని ఆరాధించి దీక్షలతో పూజించి శనివారం సాయంత్రం ఆలయంలో ఇరుముడి కట్టి స్వామివారికి చెల్లించారు. రామసముద్రం బజారు వీధుల వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి, తిరుమల రెడ్ల పల్లెలో వెలసి ఉన్న శ్రీ రామాంజనేయ స్వామి,కేశవ్ పల్లెలో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి,గుంతల పేటలో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి, ఊరు ఊరు వాడ వాడల హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్,రవి స్వామి, అరికెల పవన్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి ఎంపిడిఓ గా భాను ప్రసాద్



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 01 : రామసముద్రం మండల ఇంచార్జ్ ఎంపిడిఓ గా భాను ప్రసాద్ స్వీకరించుచున్నట్లు సీనియర్ అసిస్టెంట్ శ్రీ నివాసులు తెలియజేసారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారి నారాయణ స్వామి పదవీ విరమణ తో మదనపల్లి ఎంపిడిఓ గా ఉన్న భాను ప్రసాద్ ను మండలానికి ఇంచార్జ్ ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరిస్తునట్లు వారు తెలిపారు.

# కార్యకర్తను పరామర్శించిన టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ







రాయల్ జర్నలిజం ( శింగనమల ) జూన్ 01 : శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కె రాజన్న , అనారోగ్యంతో అనంతపురం నగరంలోని శ్రీ గాయత్రీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అక్కడికి వెళ్లి వారిని పరామర్శించిన శింగనమల నియోజకవర్గం కూటమి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ గారు, ద్విసభ్య కమిటీ సభ్యులు మంటిమడుగు కేశవరెడ్డి ,జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు పసపల హనుమంత రెడ్డి ,జిల్లా రైతు సంఘ విభాగం ఉపాధ్యక్షులు పొడరాల్ల రవీంద్ర , తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి వెంకటేశ్వర నాయుడు , పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు కాయల రమణ యాదవ్ , ముచ్చుకోట శివయ్య, డాల్ వీర్ నారాయణ, బాబా ఫక్రుద్దీన్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ బండరాయి.. కేవలం వేళ్లపైనే..! ఎలా అనేది నేటికీ మిస్టరీనే!



అమరావతి :అసాధారణమైన దృశ్యాలు కానీ.. శాస్త్రం తేల్చలేని సంఘటనలు కానీ.. ఎప్పటికీ మిస్టరీలుగానే మిగులుతాయి.మహారాష్ట్ర, శివపురిలోని హజ్రత్ ఖమర్ అలీ దర్వేష్ దర్గాలో కూడా అలాంటి మిస్టరీనే దాగి ఉంది.ఆ దర్గాలో ఉన్న ఓ 90 కేజీల రాయి.. కేవలం పదకొండు మంది చూపుడు వేళ్ల మీద నిలబడిపోతుంది. ఆ తర్వాత గాల్లోకి తేలుతుంది.'దర్వేష్ అలీ సాహెబ్' అనే ఒక ముస్లిం సాధువు.. ఎక్కడి నుంచో ఆ ప్రదేశానికి వచ్చి.. కొంత కాలం అక్కడే జీవించి, అక్కడే సజీవ సమాధి అయ్యారనేది స్థానికుల కథనం. నిజానికి ఆ దర్గాను ముస్లిమ్‌ల కంటే హిందువులే ఎక్కువగా ఆరాధిస్తుండటం విశేషం. మరీ ముఖ్యంగా హిందువుల్లో కురుమ, యాదవులు తమ పెంపుడు జీవులైన గొర్రె జాతి వృద్ధి చెందాలని, అందుకు దర్వేష్ స్వామి ఆశీస్సులు ఉండాలని.. మొక్కుబడులు కట్టి, స్వామి పేరిట ప్రతి ఏడాది ఒక పొట్టేలును విడిచిపెడతారు.సంవత్సరం పాటు దాన్ని మేపి, ఉర్సు సందర్భంగా ఆ మొక్కు చెల్లించుకుంటారు. ఈ దర్గాను 'దర్వెల్లి' అని కూడా పిలుస్తారట. స్థానిక హిందువులు ఎంతో భక్తితో ఈ దర్గా స్వామి పేర్లను తమ పిల్లలకు పెట్టుకుంటారు. అందుకే అక్కడ ఎక్కువగా దర్శం,దర్వెల్లి అనే పేర్లు వినిపిస్తుంటాయి. ఈ అనవాయితీ నేటికీ కొనసాగుతూనే ఉంది. ఇక్కడ మొక్కితే కోరిన కోరికలు తీరతాయని నమ్ముతారు చాలామంది.ఇక ఆ రాయి విషయానికి వస్తే.. అది చూడటానికి సాధారణంగానే కనిపిస్తుంది. కానీ చేతి వేళ్ల సాయంతో ఆ బండ ఎలా గాల్లోకి లేస్తుంది? అనేది మాత్రం ఎవ్వరూ కనిపెట్టలేకపోయారు. కండలు తిరిగిన ఆజానుబాహులు కొందరు ఆ బండను బలవంతంగా లేపి.. తమ ప్రతాపాన్ని చూపిస్తూ ఉంటారు. కానీ ఎవరైనా పదకొండు మంది కలసి.. 'దర్వేష్ అలీ బాబా' నామాన్ని భక్తితో జపిస్తూ ఆ బండరాయిని లేపితే.. కేవలం వేళ్లపైనే.. అది తేలికగా పైకి లేస్తుంది. ఇది ఎలా సాధ్యమో నేటికీ మిస్టరీనే!

# కొత్త విత్తనాలు వేద్దాం

అమరావతి: వరి సాగులో విత్తన మార్పిడిని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు నూతన విత్తనాల సాగును ప్రోత్సహించాలని భావిస్తోంది. ఈ మేరకు వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించారు.రాష్ట్రంలో వరి ఖరీఫ్ సీజన్‌లో 37 లక్షల ఎకరాల్లో, రబీలో 20 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. ఖరీఫ్‌లో 20 లక్షల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో మూడు దశాబ్దాల క్రితం అభివృద్ధి చేసిన వంగడాలనే నేటికీ సాగు చేస్తున్నారు. వీటిలో ప్రధానంగా బీపీటీ 5204తో పాటు ఎంటీయూ 7029, ఎంటీయూ 1061, ఎంటీయూ 1064 రకాలు ఎక్కువగా పండిస్తున్నారు.దశాబ్దాలుగా సాగవుతుండడంతో చీడపీడలను తట్టుకోలేకపోతున్నాయి. తుఫాన్లతోపాటు కొద్దిపాటి వర్షాలను సైతం తట్టుకోలేక పంటచేలు నేలచూపులు చూస్తున్నాయి.భారీ వర్షాలొస్తే ముంపు బారిన పడుతున్నాయి. వీటికి సరైన ప్రత్యామ్నాయం లేక, కొత్తగా అభివృద్ధి చేసిన వంగడాలపై అవగాహన లేక రైతన్నలు వీటిపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.

**అందుబాటులో ప్రత్యామ్నాయ రకాలు**

శాస్త్రవేత్తల సుదీర్ఘ పరిశోధనల అనంతరం ఎంటీయూ 7029, ఎంటీయూ 1061, ఎంటీయూ 1064 రకాలకు ప్రత్యామ్నాయంగా ఎంటీయూ 1318 రకం వరి విత్తనాన్ని అందుబాటులోకి తెచ్చారు. గింజ రాలకపోవడంతోపాటు తెగుళ్లను సమర్థంగా తట్టుకుని మిల్లర్లకు నూక శాతం లేని రకంగా ఈ కొత్త వరి వంగడం ప్రాచుర్యం పొందింది. ఇక బీపీటీ 5204 రకానికి ప్రత్యామ్నాయంగా ఎంటీయూ 1271, ఎన్‌డీఎల్‌ఆర్ 7 రకాలు అందుబాటులోకి వచ్చాయి.తెగుళ్లు, పురుగులను తట్టుకునే సామర్థ్యంతో అభివృద్ధి చేసిన ఈ వంగడాలు గింజ రాలకుండా అధిక దిగుబడులు ఇస్తున్నట్లు శాస్త్రవేత్తలు ధృవీకరించారు. ఆర్‌జీఎల్ 2537 రకం వరికి ప్రత్యామ్నాయంగా ఎంటీయూ 1232 రకాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఇది సన్న గింజ రకం కావడంతోపాటు అధిక దిగుబడినిస్తుంది.

**వేరుశనగలో కే-6కు ప్రత్యామ్నాయం**

ఖరీఫ్‌లో సాగు చేసే నూనె గింజల్లో అత్యధిక విస్తీర్ణం (15 లక్షల ఎకరాలు)లో సాగయ్యే వేరుశనగలో కే-6 రకాన్నే దాదాపు మూడు దశాబ్దాలుగా పండిస్తున్నారు. తెగుళ్లు, చీడపీడలతో పాటు బెట్ట పరిస్థితులను తట్టుకోలేక, ఆశించిన దిగుబడులు రాకపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారు. కే-6కు ప్రత్యామ్నాయంగా టీసీజీఎస్ 1694, కదిరి లేపాక్షి రకాలను అందుబాటులోకి తెచ్చారు. బెట్టనే కాకుండా తెగుళ్లను కూడాసమర్థంగా తట్టుకునే ఈ రకాలు అధిక దిగుబడినిస్తున్నాయని



శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు.

**దశలవారీగా విస్తరణ..**

వ్యవసాయ శాఖాధికారులు, డీఏఏటీఐ, కేవీకే శాస్త్రవేత్తలు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులతో జిల్లా స్థాయిలో నిర్వహించిన సదస్సులతో కొత్త విత్తనాల సాగుపై వ్యవసాయ శాఖ పక్కాగా కార్యాచరణ సిద్ధం చేసింది. దశలవారీగా కొత్త రకాల సాగును విస్తరించేలా ప్రణాళిక రూపొందించారు. 2024-25 సీజన్‌లో 10 శాతం, 2025-26 సీజన్‌లో 15 శాతం, 2026-27లో 25 శాతం విస్తీర్ణంలో విత్తన మార్పిడి చేయనున్నారు.తరువాత సంవత్సరాల్లో ఇదే విధానం కొనసాగుతుంది. బ్రీడర్ విత్తనాన్ని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉత్పత్తి చేసింది. ప్రభుత్వ క్షేత్రాలు/ఏపీ సీడ్స్ ఎంపిక చేసిన రైతుల క్షేత్రాల్లో బ్రీడర్ సీడ్ నుంచి మూల విత్తనాన్ని పండిస్తారు. ఏపీ సీడ్స్ ఎంపిక చేసిన రైతుల క్షేత్రాల్లో మూల విత్తనాన్ని నాటి సర్టిఫైడ్ సీడ్‌ను పండిస్తారు.వీటిని ఏపీ విత్తన ధ్రువీకరణ అథారిటీ ధ్రువీకరిస్తుంది. బ్రీడర్, ఫౌండేషన్ సీడ్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ముందుగా వీటి సాగుకు ప్రాధాన్యతనిస్తారు. పూర్తిస్థాయిలో విత్తనం అందుబాటులోకి తెచ్చిన తర్వాత సబ్సిడీపై రైతులకు సరఫరా చేసి దశల వారీగా సాగు విస్తీర్ణం పెరిగేలా ప్రోత్సహిస్తారు.

**ఆర్బీకేల ద్వారా అవగాహన**

రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎంపిక చేసిన ప్రాంతాల్లో రైతుల వారీగా సమావేశాలు నిర్వహించి తొలుత అవగాహన కల్పించనున్నారు. కొత్త రకాల ప్రత్యేకతను అందరికీ అర్థమయ్యే రీతిలో వాల్ పోస్టర్లు, కరపత్రాల ద్వారా విస్త్రత ప్రచారం కల్పిస్తారు. ఆర్బీకే ఛానల్ ద్వారా శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతుల సందేశాలతో కూడిన వీడియోల ద్వారా వీటి సాగును ప్రోత్సహిస్తారు.చిన్న చిన్న వీడియో, ఆడియో సందేశాలను రూపొందించి పంటల వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపుల ద్వారా రైతులకు చేరవేసి వాటిపై అవగాహన కల్పిస్తారు.

# విజయవాడను వణికిస్తున్న డయేరియా - ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య..!



అమరావతి : విజయవాడలో అతిసార వ్యాధి విజృంభిస్తుంది. రోజురోజు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తుంది. దీంతో ఏకంగా ఎనిమిది మంది మరణించారు.మరణించిన వారిలో ఎక్కువ మంది మహిళలే ఉన్నారు. ఎనిమిది మందిలో ఐదుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. అలాగే ఆసుపత్రుల్లో పదుల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయి. ఈ వ్యాధికి కారణం కలుషిత నీటిని వాడటమేనని వైద్యులు చెబుతున్నారు.ఈ అతిసార కేసు మొదటగా మొగల్రాజపురంలో వెలుగు చూసింది. ఆ తరువాత పాయకాపురం ప్రాంతానికి, అలా మరికొన్ని ప్రాంతాలకు ఈ వ్యాధి వ్యాప్తి విస్తరించింది. అందువల్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిల్లో పదుల సంఖ్యలో బాధితులు చికిత్స పొందుతున్నారు. ఈ వ్యాధి విజృంభణతో మరణాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నాయి.

**8కి చేరిన మృతుల సంఖ్య !**

గత 15 రోజుల్లో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. మరిన్ని మరణాలు సంభవించే అవకాశం ఉంది. మరణించిన వారిలో ఎక్కువ మంది మహిళలే ఉన్నారు. ఎనిమిది మందిలో ఐదుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. పాయకాపురం రాధానగర్ కు చెందిన చౌదరి కనకమ్మ (60), రామవరపు సన్యాసమ్మ (80), యడ్లపల్లి వినరు సిద్ధార్థ (ఏడాది), మొగల్రాజపురం గుమ్మడు వారి వీధికి చెందిన మెట్టు అంజమ్మ (70), శిఖా ఇందిర (36), కాకర్లమూడి ఇందిర (55), ఇడుపుల కల్యాణ్ (26), వల్లూరి దుర్గారావు (46) అతిసార వ్యాధితో మరణించారు.పాయకాపురం, మొగల్రాజపురం ఈ రెండు ప్రాంతాలకు చెందిన సుమారు 50 మందికిపైగా అతిసార వ్యాధి బాధితులు వివిద్ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. విజయవాడ నగరంలో నీటి సమస్య ఈనాటిది కాదు. ఎప్పటినుంచో ఇక్కడ నీటి సమస్యతో ప్రజలు బాధపడుతున్నారు. ఎంత మొర పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోలేదని బాధితులు చెబుతున్నారు. అయితే కలుషిత నీటి వల్లే ఈ వ్యాధి విజృంభిస్తుంది. దీంతో డయేరియా కేసులు భారీగా పెరుగుతున్నాయి.అధికారులు, పాలకుల అలసత్వంతో కలుషిత నీటి తాగడంతో సామాన్య ప్రజలు వ్యాధి బారిన పడుతున్నారు. ఈ వ్యాధి బారిన పడుతున్న బాధితుల్లో నిరుపేదలే అధికంగా ఉన్నారు. ఏడాదిలోపు వయస్సు ఉన్న చిన్నారులు సైతం ఈ వ్యాధి బాధితుల్లో ఉండటం దారుణం. కలుషిత నీరు మంచి నీటి సరఫరా పైప్ లైన్లలో కలుస్తున్నప్పటికీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (విఎంసి) అధికారులు పట్టించుకోవడం లేదు. అలాగే డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో కనీస వైద్య సేవలు అందించడం లేదు. దీంతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అధికారులు ఇంటింటి సర్వే**

డయేరియా వ్యాధి మరణాలు రోజు రోజుకు పెరగడంతో అధికారులు అలసత్వం వదిలారు. ఆలస్యంగానైనా మేల్కొన్న అధికారులు డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చేపట్టి, రక్త నమూనాలను సేకరిస్తున్నారు. అయితే రక్త నమూనాల ఫలితాలను మాత్రం వైద్యా ఆరోగ్య శాఖ వెల్లడించలేదు. ప్రజలు నమూనాల ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.

# టీడీపీ భారీ ఆశలు అక్కడే, కానీ - వైసీపీ బిగ్ ట్విస్ట్, అదే జరిగితే..!




అమరావతి :ఏపీలో అధికారం దక్కేదెవరికి. ఈ నెల 4న ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. ప్రధాన పార్టీలు గెలుపు పైన ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పోలింగ్ సరళి పైన తుది అంచనాల్లో ఉన్నాయి.నేడు వెల్లడి కానున్న ఎగ్జిట్ పోల్స్ తో తమ అంచనాలు ఎంత వరకు దగ్గరగా ఉంటాయానే లెక్కలు వేస్తున్నారు. హెూరాహెూరీగా సాగిన ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ పై టీడీపీ భారీ ఆశలు పెట్టుకుంది. వైసీపీ వాదన భిన్నంగా ఉంది. దీంతో, హైకోర్టులో నేడు కీలక తీర్పు వెల్లడి కానుంది.

**టీడీపీ అంచనాలు :** ఏపీలో పోస్టల్ బ్యాలెట్ తమకే అనుకూల ంగా ఉంటుందని టీడీపీ కూటమి ఆశిస్తోంది. కానీ, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేసేటప్పుడు ఓటరు డిక్లరేషన్‌కు చెందిన ఫామ్-13ఏ'పై అటెస్టింగ్ అధికారి పేరు, హెూదా, సీలు లేకపోయినా అనుమతించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను హైకోర్టులో వైసిపి సవాల్ చేసింది.దీనిని శుక్రవారం హెకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కిరణ్మయి ప్రతాప, జస్టిస్ న్యాపతి విజరులతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో ఈ రోజు సాయంత్రం 6 గంటలకు తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని ప్రకటించింది.

**కోర్టులో వాదనలు :** ఫారమ్-13ఏపై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటే చాలని, పేరు, హెూదా, సీలు లేకపోయినా పోస్టల్ బ్యాలెట్‌ను పరిగణనలోకి తీసుకోవచ్చంటూ మే 30న కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ వైసిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి అత్యవసర పిటిషన్ దాఖలు లచేశారు.ఆయన తరపున సీనియర్ అడ్వకేట్స్ అభిషేక్ సింఘ్వీ (సుప్రీంకోర్టు), పి వీరారెడ్డి వాదిస్తూ, ఎపిలో సుమారు 5.5 లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని, వీటికి సంబంధించిన మార్గదర్శకాల మార్పును రద్దు చేయాలని కోరారు. ఎపిలో మాత్రమే ఈ తరహా ఉత్తర్వులు జారీ చేయడం దారుణమన్నారు. ఎన్నికల్లో చెల్లని ఓట్లను లెక్కింపులో పరిగణనలోకి తీసుకునేలా ఇసి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

**తీర్పు పై ఉత్కంఠ :** అటెస్టింగ్ అధికారి సంతకం సరిపోతుందన్న ఇసి నిర్ణయాన్ని కొట్టేయాలని కోరారు. ఇసి తరపున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశారు ప్రతివాదన చేస్తూ, ఎన్నికల విధుల్లో ఉండి ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేసిన ఉద్యోగులకు మాత్రమే 30న జారీ చేసిన ఉత్తర్వులు చెల్లుబాటు అవుతాయన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగ హక్కు గతేడాది ఆగస్టులో నిబంధన 18(ఏ) అమల్లోకి వచ్చిందన్నారు. అలాంటి కేంద్రాల వద్ద అటెస్టింగ్ ఆఫీసర్‌ను రిటర్నింగ్ అధికారే నియమించారని చెప్పారు. ఫారం-13ఏపై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటే సరిపోతుందని వివరించారు. దీంతో..కోర్టు తీర్పు వైపు పార్టీలు ఉత్కంఠగా చూస్తున్నాయి.

# ఏపీ ప్రజల ఎమోషనల్ అటాచ్మెంట్ - తెగిపోతుందా..!




అమరావతి : ఏపీలో ఎన్నికల ఫలితాల పై ఉత్కంఠ పెరుగుతోంది. ఏపీలో అధికారంతో సహా పలు కీలక అంశాలకు ఈ ఫలితాలు సమాధానంగా నిలవనున్నాయి. ఏపీ రాజధాని అంశం పైన రాజకీయంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్న సమయంలో ప్రజా తీర్పు కీలకం కానుంది. (ఆదివారం) రాష్ట్ర విభజనకు పదేళు పూర్తవుతోంది. చట్ట ప్రకారం హైదరాబాద్‌తో, తెలంగాణతో బంధం పూర్తిగా తెగిపోతుంది. హైదరాబాద్ తో ఏపీ ప్రజలకు ఎమోషనల్ అటాచ్మెంట్ కొసాగుతోంది. మరి నెక్స్ ఏంటి.

**ఉమ్మడి రాజధాని :** ఏపీ రాజధాని పై వివాదం కొనసాగుతోంది. ఇదే సమయంలో 2014లో పార్లమెంట్ లో ఆమోదించిన విభజన చట్టం మేరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కాలపరిమితి ముగిసింది. ఇక, రేపటి నుంచి హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే రాజధాని. కానీ, విభజన చట్టంలోని షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో ఉన్న రూ.వేల కోట్ల విలువైన ఆస్తుల పంపకాలు ఇంకా జరగలేదు.రాష్ట్ర విభజన సమయంలోనూ హైదరాబాద్ తమది కాకుండా పోతుందనే ఉద్వేగం ఏపీ ప్రజల్లో కనిపించింది. పదేళ్ల కాలంలో ఏపీలో కొత్త రాజధాని నిర్మాణ సమయం కోసం ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను ప్రకటించారు. కానీ, ఏపీలో ఇప్పటికీ రాజధాని అంశం ఇంకా న్యాయస్థాన పరిధిలోనే ఉంది.

**కాలపరిమితి ముగింపు :** ఏపీ నుంచి తెలంగాణకు వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్న 1,942 మంది ఉద్యోగులు, తెలంగాణ నుంచి ఏపీకి వచ్చేందుకు దరఖాస్తు చేసుకున్న 1,442 మంది ఉద్యోగుల బదిలీ ప్రక్రియను పూర్తిచేయాలని నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వాన్ని సంప్రదించగా, ఎన్నికల కోడ్ ముగిశాఖ నిర్ణయం తీసుకుంటామందని అధికారులు వెల్లడించారు.విశాఖలో గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్‌కు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రానికి పంపామని, నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం అంచనా రూ.294 కోట్లని పేర్కొన్నారు. భూమి విలువ రూ.358 కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు.ఈ పదేళ్లలో తెలంగాణ నుంచి ఏపీకి వలస వచ్చిన వారికి సంబంధించి ఎన్ని దరఖాస్తులు ఉన్నాయి, వాటిలో ఎన్ని ఆమోదించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయన్న విషయాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియ జేయాలని, దీనికి అనుగుణంగా ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను సవరించాలి.

**ఫలితాల తరువాత :** హైదరాబాద్‌లో ఏపీ ప్రభుత్వానికి చెందిన ఆయా శాఖల పరిధిలో ఉన్న భవనాలను తెలంగాణ ప్రభుత్వానికి అప్పజెప్పేందుకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. వీటిలో 5 మంత్రుల క్వార్టర్లు, 14 ఎమ్మెల్యే క్వార్టర్లు ఉన్నాయి. లేక్‌వ్యూ అతిథి గృహం, సీఐడీ హెడ్‌క్వార్టర్స్, హెర్మిటేజ్ భవనాలు ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి.వీటిని జూన్ 2 తర్వాత కూడా తమ అధీనంలోనే ఉంచుకుంటామని ఏపీ ప్రభుత్వం.. తెలంగాణ ప్రభుత్వానికి తెలిపింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఇంకా స్పందన రాలేదు. ఇక..హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రాజధానిగానే ఇక కొనసాగినా...భాగ్యనగరంతో తమకు ఉండే అనుబంధం మాత్రం కొనసాగుతుందని తమ అభిమానం చాటుకుంటున్నారు.

# ఏపీలో ఎగ్జిట్ పోల్స్ చెప్పిందే జరుగుతుందా?




అమరావతి : దేశవ్యాప్తంగా నేడు ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయి. ఎగ్జిట్ పోల్స్ పైన అందరికీ భారీ అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అయితే ఎగ్జిట్ పోల్స్ టెన్షన్ పీక్ కు చేరుకుంది.ఎగ్జిట్ పోల్స్ లో ఏ పార్టీ విజయం సాధించబోతుంది? ఓటమి పాలయ్యే పార్టీ ఏమిటి? ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి? ఏపీ ప్రజలు ఎవరిని ఆదరించారు? ఎవరిని అధికారానికి దూరంగా విసిరేశారు? అనేది ఇప్పుడు చర్చగా మారింది.ఏపీ ప్రజల్లో ఎగ్జిట్ పోల్స్ టెన్షన్‌తుది విడత పోలింగ్ ముగిశాక ఈరోజు సాయంత్రం ఆరున్నర గంటల తర్వాత రానున్న ఎగ్జిట్ పోల్స్ పై ఏపీ ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈసారి ఏ పార్టీ అధికారంలోకి వస్తుందని కచ్చితంగా చెప్పలేని పరిస్థితిలో ఏపీవాసులు ఉన్న నేపథ్యంలో, అందరూ ఎగ్జిట్ పోల్స్ పైన దృష్టి సారించారు. మే 13వతేదీన ఏపీలో ఎన్నికల జరిగిన 175అసెంబ్లీ, 25లోక్‌సభ స్థానాలపైన నేడు ఎగ్జిట్ పోల్స్ ఒకటొకటిగా విడుదల కానున్నాయి.

**ఎగ్జిట్ పోల్స్ కు రెడీ అయిన జాతీయ, లోకల్ సర్వే సంస్థలు**

జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భంగా వెలువడే ఫలితాలకు ఇంచుమించుగా ఈ ఎగ్జిట్ పోల్స్ ఉంటాయన్న అంచనాలు ఉన్నాయి. ఇండియా టీవీ, సీఎన్బీసీ, ఇండియాటుడే-మైయాక్సిస్, చాణక్య, న్యూస్ 18, సీఎన్ఎన్ ఐబీఎన్, ఏబీపీ న్యూస్ నీల్సన్, టైమ్స్ నౌ, ఎన్డీటీవీ.. వంటి పలు జాతీయ మీడియా సంస్థలతో పాటు ఏపీ- తెలంగాణకు చెందిన ఆరా వంటి ఎన్నికల సర్వే సంస్థలు కూడా నేడు తమ అంచనాలను వెల్లడించబోతోన్నాయి.

**జగన్ , చంద్రబాబుతో సహా అందరి దృష్టి ఎగ్జిట్ పోల్స్ పైనే**

ఈ క్రమంలో ఏపీ వాసులకు ఎగ్జిట్ పోల్స్ పైన బిపి పెరిగిపోతుంది. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి తదితరులు ఎగ్జిట్ పోల్స్ ఇచ్చే ట్రెండ్ పైన ఫోకస్ చేయనున్నారు.

**ఏపీలో గెలిచేది ఎవరు?**

ఏపీలో రాజకీయ పార్టీల మాట అటుంచితే, ప్రజలలో మాత్రం ఏం జరగబోతుంది అన్నది నేడే తెలుసుకోవాలి అన్న ఉత్కంఠ కనిపిస్తుంది. ఏపీలో టీడీపీ కూటమి విజయం సాధిస్తుందా? లేక వైసిపి గెలవబోతుందా? అన్నదానిపై ఒక స్పష్టత నేడు వస్తుందని ఏపీ ప్రజలు భావిస్తున్నారు.

**సీట్లపై అంచనా తప్పినా విజయంపై ఫుల్ క్లారిటీతో మెజార్టీ ఎగ్జిట్ పోల్స్**

ఎందుకంటే దాదాపు చాలావరకు ఎగ్జిట్ పోల్స్ సంస్థలు ఫలితాలు కచ్చితంగా అంచనా వెయ్య లేకపోయినప్పటికీ, అధికారం దక్కించుకునే పార్టీ విషయంలో మాత్రం ఫుల్ క్లారిటీ ని గతంలో జరిగిన అనేక ఎన్నికల సందర్భాలలో ఇచ్చాయి. ఈ క్రమంలోని ఏపీలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఎగ్జాట్ పోల్స్ ను ప్రతిబింబిస్తాయి అన్న భావనలో ఏపీ వాసులు ఎదురు చూస్తున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM


# రష్యాపైకి అమెరికా తయారీ ఆయుధాలు

వాషింగ్టన్: ఖర్కివ్ ప్రాంతాన్ని కాపాడుకునే ప్రయత్నంలో రష్యా భూభాగంలోకి 'అమెరికా తయారీ ఆయుధాలు' వినియోగించేందుకు ఉక్రెయిన్‌ను అనుమతించాలని అగ్రరాజ్య అధ్యక్షుడు జో బైడెన్ నిర్ణయించారు. ఇదివరకు విధించిన మౌఖిక ఆంక్షలను ఈ మేరకు పాక్షికంగా సడలించారు. ఈ విషయాన్ని అమెరికా అధికార వర్గాలు వెల్లడించాయి. తాము సమకూర్చిన దీర్ఘశ్రేణి క్షిపణులను, ఇతర ఆయుధాలను రష్యా భూభాగం లోపల దాడులకు ఉక్రెయిన్ ఉపయోగించరాదనే విధానంలో ఎలాంటి మార్పులేదని, ప్రస్తుత సడలింపు ఖర్కివ్ వరకేనని స్పష్టంచేశాయి. ఆ ప్రాంతంలో రష్యా దళాలు దాడికి దిగినా, అలాంటి సన్నాహాల్లో ఉన్నా, వాటిని ఎదుర్కొనేందుకు మాత్రం తాము సరఫరా చేసిన ఆయుధాలు వాడుకోవచ్చని వివరించాయి. ఉక్రెయిన్‌లో రెండో పెద్ద నగరమైన ఖర్కివ్.. రష్యా సరిహద్దుకు కేవలం 20 కి.మీ. దూరంలో ఉంటుంది. రష్యా దాడుల నుంచి దీనిని కాపాడుకునేందుకు అమెరికా ఆయుధాలను వాడేలా అనుమతివ్వాలని ఉక్రెయిన్ అధికారులు పలుమార్లు విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇటీవల కీవ్‌కు వెళ్లినప్పుడు కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ దీనిపై ప్రత్యేకంగా అభ్యర్థించారు. బ్లింకెన్ ఆ సందేశాన్ని బైడెన్‌కు చేరవేయడంతో మార్గం సుగమమైంది. 2022 ఫిబ్రవరిలో యుద్ధం మొదలైనా ఇప్పటివరకు తమ ఆయుధాలను రష్యాపై ఉపయోగించడానికి అమెరికా అంగీకరించలేదు. వీటికి అనుమతిస్తే రష్యాను రెచ్చగొట్టినట్లయి, యుద్ధం మరింత విస్తృతమవుతుందని అగ్రరాజ్యం ఉద్దేశం. ఇతర దేశాల నుంచి కూడా



సూచనలు రావడంతో ఇప్పుడు వైఖరి మార్చుకుంది. అమెరికా తాజా నిర్ణయం దరిమిలా జర్మనీ కూడా తమ ఆయుధాలను రష్యాపై వినియోగించడానికి ఉక్రెయిన్‌ను అనుమతించింది. ఖర్కివ్‌లోని ఒక అపార్ట్‌మెంట్ సముదాయంపై రష్యా జరిపిన బాలిస్టిక్ క్షిపణి దాడుల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సహాయక చర్యలు చేపట్టడానికి వెళ్లినవారిపైనా దాడి కొనసాగింది. పాశ్చాత్య దేశాల ఆయుధాలను ఉపయోగించి రష్యాపైకి ఉక్రెయిన్ దాడులు చేయాలని కొన్ని నాటో దేశాలు చేస్తున్న ప్రతిపాదనను హంగరీ వ్యతిరేకించింది. ఈ ప్రతిపాదనలు ఐరోపాను విధ్వంసం వైపు తీసుకువెళ్తాయని అభిప్రాయపడింది.

# మళ్లీ ఉత్తర కొరియా కవ్వింపు



సియోల్: దక్షిణ కొరియాపై ముందస్తు దాడి జరిపే సత్తా తమకుందని చాటడానికి.. అణ్వస్త్రాలను మోసుకెళ్లగల రాకెట్లతో ఉత్తర కొరియా సైన్యం తమ దేశాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ సమక్షంలో యుద్ధ విన్యాసాలు చేపట్టింది. ఉత్తర కొరియా గతంలోనూ ఇలాంటి విన్యాసాలు జరిపింది కానీ, ఇటీవల గూఢచర్య ఉపగ్రహ ప్రయోగం విఫలమైన తరవాత జరపడం ఇదే మొదటిసారి. కిమ్ చూస్తుండగా కనీసం 18 రాకెట్లను ప్రయోగించారు. దక్షిణ కొరియాపై ఉత్తర కొరియా బెలూన్ల ద్వారా చెత్త జారవిడవడం ఆవేశకావేశాలను పెంచింది. దీనికి ప్రతిగా దక్షిణ కొరియా సరిహద్దుల్లో లౌడ్‌స్పీకర్ల ద్వారా ఉత్తర కొరియా ప్రజలకు సందేశాలు వినిపించే అవకాశం ఉంది. కిమ్ ప్రభుత్వం ఉత్తర కొరియా ప్రజల మానవ హక్కులను ఎలా కాలరాస్తోందో తెలుపుతూ నినాదాలు, ప్రసంగాలను వినిపించవచ్చు. ఉత్తర కొరియన్లకు విదేశీ రేడియో, టీవీ ప్రసారాలు అందవు కాబట్టి లౌడ్ స్పీకర్లే శరణ్యం.

# భారత రాఫెల్ యుద్ధ విమానాలకు కౌంటర్‌గా పెద్ద ప్లాన్ వేసి.. సరిహద్దుల వద్ద అమలు చేస్తున్న చైనా

అమరావతి : ఫ్రాన్స్ నుంచి భారత్ దిగుమతి చేసుకున్న అత్యాధునిక రాఫెల్ యుద్ధ విమానాలు చైనా గుండెల్లో దడ పుట్టిస్తున్నట్లున్నాయి. రాఫెల్-ఎం విమానాలను కూడా భారత నేవీ అమ్ములపొదిలో చేర్చుకునేందుకు కేంద్ర సర్కారు ఫ్రాన్స్ తో చర్చలు జరుపుతున్న విషయం తెలిసిందే. దీంతో రాఫెల్ కు కౌంటర్ గా చైనా అధునాతన స్టెల్త్ ఫైటర్ జెట్లు జే-20లను మోహరించింది. హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాల ద్వారా ఈ విషయాలు తెలిశాయి. J-10 ఫైటర్లు కూడా అందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇవి షిగాట్సే ఎయిర్ బేస్ వద్ద ఉన్నట్లు హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలిసింది. టిబెట్‌లోని రెండో అతిపెద్ద నగరం షిగాట్సే. అక్కడి ఎయిర్‌బేస్ భారత సరిహద్దు నుంచి కేవలం 150 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. అలాగే, బెంగాల్‌లోని హసిమారాలోని భారత వైమానిక దళం స్థావరం నుంచి అది దాదాపు 300 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. హసిమారాలోనే ఇండియా 16 రాఫెల్ యుద్ధ విమానాలతో రెండో స్క్వాడ్రన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. షిగాట్సేలో పౌర, సైనిక అవసరాల కోసం చైనా విమానాశ్రయం నిర్మించింది. అక్కడే ఇప్పుడు చైనా జే-20 ఫైటర్లను మోహరించింది. అంతేగాక, ఏకేజే 500 ఎయిర్ బోర్న్ ఎర్లీ



వార్నింగ్, కంట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్ ను కూడా మోహరించింది. చైనా తీరుపై భారత్ ఇప్పటివరకు అధికారికంగా ఏ వ్యాఖ్యా చేయలేదు. గత ఏడాది కూడా చైనా జే-20 ఫైటర్లను ఇదే విధంగా మోహరించింది. భారత్ ప్రస్తుతం మొత్తం కలిపి 36 జెట్లతో రెండు రాఫెల్ స్క్వాడ్రన్లను నిర్వహిస్తోంది. చైనా ఇప్పటికే దాదాపు 250 J-20 స్టెల్త్ ఫైటర్లను అభివృద్ధి చేసుకుంది. J-20లను ముఖ్యంగా చైనా తూర్పు సరిహద్దులో, పసిఫిక్ సముద్రతీరాన్ని రక్షించడానికి వాడుతుంటుంది.

# ఏసీబీ ట్రాక్ రికార్డ్.. 5నెలల్లో 50మంది అధికారులపై ఏసీబీ కేసులు..!



అమరావతి : లంచం.. ఈ మాట వినిపిస్తే ఏసీబీ ప్రత్యక్షమవుతోంది. పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్టీఏ ఇలా..ఏ శాఖ అయినా సరే.. డోన్ట్ కేర్ అంటోంది. లంచావతారులను ట్రాప్ చేసి మరీ పట్టుకుంటోంది. కన్నింగ్ ఆఫీసర్లకు జైలులో చిప్ప కూడు తినిపిస్తోంది. గత ఐదు నెలల్లో ఏసీబీ అధికారుల ట్రాక్ రికార్డ్ చూస్తే.. అక్రమార్కులు గజగజ వణికిపోతున్నారు. తెలంగాణలో అవినీతి అధికారులపై ఫోకస్ పెట్టింది ఏసీబీ. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను వేటాడుతోంది. ఆదాయానికి మించి ఆస్తులు పోగేసిన వారిని టార్గెట్ చేసుకుని ఏసీబీ ముందుకు సాగుతోంది. అవినీతికి పాల్పడుతున్న అధికారులను ట్రాప్ చేసి మరీ పట్టుకుంటోంది. ఐదు నెలల్లో దాదాపు 50కి మందికిపైగా అధికారులపై కేసులు ఫైల్ చేసింది. అక్రమాస్తుల కేసులో సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావుకు చిప్పకూడు తినిపించారు ఏసీబీ అధికారులు. ఫిర్యాదుదారుడు, నిందితుడు.. ఇద్దరి నుంచీ డబ్బు వసూలు చేయడంలో ఉమామహేశ్వరరావు మార్కే డిఫరెంట్. ల్యాండ్ సెటిల్మెంట్ కేసుల్లో ఉమామహేశ్వరరావు బాగా దండుకున్నట్టు గుర్తించారు . ఈ కన్నింగ్ ఏసీపీకి 14రోజుల రిమాండ్ విధించి జైలుకు పంపించింది ఏసీబీ. విచారణకు ఉమామహేశ్వరరావు సహకరించడం లేదని ఏసీబీ అధికారులు చెప్తున్నారు. గత జనవరిలో HMDA మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణను ట్రాప్ చేసి పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. హెచ్ఎండీఏలో కింగ్ మేకర్‌గా శివబాలకృష్ణ అక్రమ వసూళ్లతో కోట్లాది రూపాయలు కూడబెట్టాడు. డబుల్ రోల్-డబుల్ క్యాష్ పద్ధతిలో బిల్డర్లకు, రియల్టర్లకు, ఇన్‌ఫ్రా ఓనర్లకు, ల్యాండ్ వెంచర్ల యజమానుల ఫైల్స్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. బినామీల పేరుతో వందల ఎకరాలు కూడబెట్టాడు. ఈ అవినీతి తిమింగలాన్ని కూడా ఏసీబీ అధికారులు..జైలుకు పంపించారు. నాంపల్లి ఇరిగేషన్ కార్యాలయం దాడులు చేసి నలుగురు ఇరిగేషన్ అధికారులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా ఈఈ బన్సీలాల్‌తో పాటు ఇద్దరు ఏఈలు, సర్వేయర్‌ను ట్రాప్ చేశారు. నలుగురు ఇరిగేషన్ అధికారులను నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. హైదరాబాద్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు. ఓ కేసు విషయంలో 3లక్షలు లంచం తీసుకుంటూ సీఐ వీరస్వామి, ఎస్సై షఫీ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అవినీతి ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్న RTA కార్యాలయాలపై ఏసీబీ నజర్ పెట్టింది. లారీ, టాక్సీ డ్రైవర్ల గెటప్పుల్లో ఆఫీసుల్లోకి ఎంట్రీ ఇచ్చి అక్రమార్కుల భరతం పడుతున్నారు అధికారులు. మహబూబాబాద్? ఆర్టీఏ ఆఫీస్‌లో పని చేస్తున్న ఐదుగురు ప్రైవేట్ ఏజెంట్లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నగదు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ పరిధిలోని ఖైరతాబాద్, మలక్‌పేట్, నాగోల్, అత్తాపూర్,బండ్లగూడ, మహబూబ్‌నగర్, సిద్దిపేట ఆర్టీఏ కార్యాలయాల్లో సోదాలు చేశారు. పలువురు బ్రోకర్లతో పాటు అవినీతి అధికారులను అదుపులో తీసుకుని విచారించారు. మహబూబ్ నగర్, నల్లగొండ ఆర్టీఏ కార్యాలయంపై ఏసీబీ దాడులు చేసింది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రూ. 25వేలు లంచం తీసుకుంటూ మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి ఏసీబీ దొరికిపోయింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో 20 వేలు లంచం తీసుకుంటూ హుజురాబాద్

# టిడిపి కూటమి కొంప ముంచిన మహిళలు?

అమరావతి : ఏపీలో మహిళలు టిడిపి కొంపముంచనున్నారా? గుంప గుత్తిగా వైసీపీకి ఓట్లు వేశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పోలింగ్ ముగిసిన వెంటనే టిడిపి కూటమికి అనుకూల వాతావరణం కనిపించింది. కానీ పూర్తిస్థాయిలో లెక్కలు వేసిన తర్వాత డీలా కనిపిస్తోంది. మహిళా ఓటింగ్ పెరగడం, వృద్ధులు పెద్ద ఎత్తున ఓట్లు వేయడం వంటి కారణాలు చూస్తే వైసిపికి ధీమా పెరిగింది. టిడిపి కూటమిలో ఆందోళన కనిపిస్తోంది. అందుకే వైసిపి అధినేత గతం కంటే మెరుగైన సీట్లను దక్కించుకుంటామని ధీమా కనబరిచారు. వారితో పోల్చుకుంటే టిడిపి నేతల్లో ధీమా వ్యక్తం కావడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల మంది మహిళలకు కొత్తగా ఓట్లు వచ్చాయి. వారంతా వైసీపీ వైపు మొగ్గుచూపి ఉంటారని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఐదు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేసిన సంగతి తెలిసిందే. కేవలం మహిళల పేరుతోనే, వారు లబ్ధిదారులుగా చూపించి, వారి ఖాతాలోనే నగదు పెద్ద ఎత్తున జమ చేశారు. దీంతో వైసిపి పై ఒక రకమైన పాజిటివ్ వారిలో వ్యక్తం అవుతుంది. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ సెంటర్ల వద్ద మహిళలు బారులు తీరారు. వృద్ధులు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో కచ్చితంగా వారంతా వైసీపీకి ఓటు వేసి ఉంటారని ఒక అంచనాలు బయటకు వచ్చాయి. వైసీపీలో ధీమాకు అదే కారణం. టిడిపి కూటమిలో



భయానికి కూడా వారే కారణం కావడం విశేషం. అయితే మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున బారులుదీరడం తమకు అనుకూలమని టిడిపి సైతం అంచనా వేయడం ప్రారంభించింది. ముఖ్యంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ప్రతినెలా నగదు సాయం, పింఛన్ మొత్తాన్ని నాలుగువేల రూపాయలకు పెంపు, జూలై నెలలో ఒకేసారి 7వేల రూపాయలు పింఛన్ మొత్తంలో అందుతుందని ప్రచారం తదితర కారణాలతో మహిళలు, వృద్ధులు టిడిపి కూటమికి ఓటు వేసి ఉంటారు అన్నది ఒక అంచనా. అయితే తాము ఇప్పటికే సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలు చేసి ఉన్నందున, గతంలో చంద్రబాబు హామీ ఇచ్చి విస్మరించినందున.. వైసీపీకే మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున ఓట్లు వేసి ఉంటారని వైసీపీ శ్రేణులు భావిస్తున్నాయి. అయితే నిన్నటి వరకు గెలుస్తామన్న టిడిపి ధీమా.. క్రమేపీ సడలుతోంది.

# భారత్‌కు చేరిన లక్ష కిలోల బంగారం.. ప్రత్యేక విమానాల్లో తీసుకొచ్చిన రిజర్వ్ బ్యాంక్



అమరావతి : పసిడి పరుగులు తీస్తూ భారత్‌కు చేరుకుంది. ఒకటి కాదు రెండు కాదు. అక్షరాలా లక్ష కిలోల బంగారం.. భారత గడ్డపై దిగింది. ఏకదమ్మున వంద టన్నుల బంగారాన్ని లండన్ నుంచి ఇండియాకు తీసుకొచ్చింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. భారత్‌లో మళ్లీ స్వర్ణ యుగం మొదలైంది. ఇప్పుడు స్వర్ణ భారత్. 24 కేరట్స్ బంగారంలా మెరిసిపోతోంది. కొత్త బంగారు లోకంగా మారిన భారత్ సరికొత్త స్వర్ణ చరిత్రకు శ్రీకారం చుట్టింది. అది 1990. అప్పటి జనతాదళ్ సర్కార్ అసమర్ధ పాలనతో దేశం దివాలా అంచులకు చేరుకుంది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ నిల్వలు అడుగంటాయి. దిగుమతులు చేసుకుంటే చెల్లించడానికి చేతిలో చిల్లిగవ్వ లేదు. చేసేదిలేక అప్పటి కేంద్ర ప్రభుత్వం.. ఏకంగా విదేశాల్లోని మన రాయబార కార్యాలయాలను తాకట్టు పెట్టే దుస్థితికి చేరుకుంది. అప్పటికీ పరిస్థితి మెరుగు పడకపోవడంతో 47 టన్నుల బంగారాన్ని ఢిల్లీలోని ఆర్బీఐ వాల్టుల నుంచి ఇంగ్లండ్‌కు నౌకల ద్వారా తరలించి అక్కడ తాకట్టు పెట్టారు. ఆర్థిక గండం నుంచి గట్టెక్కారు.

### అపర చాణక్యుడు పీవీ నరసింహారావు

ఆ తర్వాత భారత ప్రధానిగా పగ్గాలు చేపట్టిన అపర చాణక్యుడు పీవీ నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ కలిసి మ్యాజిక్ చేశారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను మళ్లీ పట్టాలెక్కించారు. ఇంగ్లండ్‌లో తాకట్టు పెట్టిన బంగారాన్ని కూడా విడిపించారు. అయితే దాన్ని దేశానికి తీసుకుని రాకుండా యూకేలోనే ఉంచేశారు. దానికి కారణాలు లేకపోలేదు. బ్రిటన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లో ప్రపంచంలోని చాలా దేశాలు తమ బంగారం నిల్వలు దాచుకుంటాయి. అవి సురక్షితంగా ఉండడమే కాకుండా, ఆయా దేశాలకు స్టోరేజీ ఖర్చులు, ఇబ్బందులు తప్పుతాయి. ప్రపంచంలో పసిడి నిల్వలు స్టోరేజీ చేసే బ్యాంకుల్లో ఇంగ్లండ్ బ్యాంక్‌ది రెండో స్థానం.

### భారీగా బంగారాన్ని కొనుగోలు చేసిన భారత్

ఆ తర్వాత టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసిన భారత్.. ఆ పసిడిని కూడా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లోనే స్టోరేజ్ చేసింది. ఇప్పుడు బ్రిటన్ బ్యాంకు నేల మాళిగల్లో మొత్తం 513 టన్నుల మనం బంగారం మూలుగుతోంది. ఇప్పుడు దానిలో 100 టన్నుల బంగారం.. అంటే లక్ష కిలోల గోల్డ్‌ని ప్రత్యేక విమానాల ద్వారా ఇండియాకు తీసుకొచ్చి, భారత రిజర్వ్ బ్యాంక వాల్టుల్లో భద్రపరిచారు. 1991 తర్వాత ఇంత బంగారాన్ని తరలించడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

### యూకే బ్యాంక్‌లోనే భద్రంగా భారత బంగారం

ఇక 2017 నుంచి ఆర్బీఐ భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. 2009లో 200 టన్నుల బంగారాన్ని %×వీఖీ% నుంచి కొనుగోలు చేసింది. అప్పటినుంచి ఆర్బీఐ తన పసిడి పరుగులు ఆపలేదు. బంగారాన్ని ప్రతి ఏటా కొంటూనే ఉంది. మన దేశపు మొత్తం విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో బంగారం వాటా దాదాపు 8 శాతం ఉంటుంది. ఈ ఏడాది మార్చికి ఆర్బీఐ దగ్గర ఉన్న బంగారం నిల్వలు అక్షరాలా 822 టన్నులు. వీటిలో 413 టన్నుల బంగారం ఇంకా యూకే బ్యాంక్‌లోనే భద్రంగా ఉంది. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరంలో 27 టన్నుల బంగారాన్ని ఆర్బీఐ కొనుగోలు చేసింది.

### భారీగా బంగారం కొంటున్న చైనా, రష్యా

మరోవైపు చైనా సెంట్రల్ బ్యాంక్ కూడా తెగ బంగారం కొంటోంది. అటు రష్యా సెంట్రల్ బ్యాంక్ కూడా అదే బంగారపు బాటలో పయనిస్తోంది. ఇలా చాలా దేశాలు తమ పుత్తడి నిల్వలను పెంచుకుంటున్నాయి. అమెరికన్ డాలర్ మీద ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికే చాలా దేశాలు ఇలా చేస్తున్నాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇక ఇన్‌ఫ్లేషన్‌కు అడ్డుకట్ట వేయడానికి కూడా పసిడి నిల్వలు ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు.

### ఎవరి దగ్గర ఎంత బంగారం ఉందంటే..!

ప్రపంచంలో అత్యధికంగా అమెరికా దగ్గర 8,133.46 టన్నుల బంగారం మూలుగుతోంది. రెండో స్థానంలో ఉన్న జర్మనీలో 3,352.65 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. మూడో స్థానంలో ఉన్న ఇటలీ దగ్గర 2,451.84 టన్నుల బంగారం ఉంది. ఇక ఫ్రాన్స్ దగ్గర 2,436.88 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఐదో స్థానంలో ఉన్న రష్యాలో 2,332.74 బంగారం నిల్వలు ఉన్నాయి. చైనా దగ్గర 2,262.45 టన్నుల బంగారం ఉంది. స్విట్జర్లాండ్‌లో 1040 టన్నుల పుత్తడి ఉంది. జపాన్ బ్యాంక్‌లో 845.97 టన్నుల బంగారం మూలుగుతోంది. ఇక పుత్తడి నిల్వల్లో ప్రపంచంలో తొమ్మిదో స్థానంలో ఉన్న మన భారత్‌లో 822.09 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. నెదర్లాండ్స్‌లో 612.45, టర్కీలో 570.30, తైవాన్‌లో 423.63, పోర్చుగల్‌లో 382.63, పోలెండ్‌లో 359.89, ఉజ్బెకిస్తాన్‌లో 357.69, సౌదీ అరేబియాలో 323.07, కజకిస్తాన్‌లో 310.62, ఇంగ్లండ్‌లో 310.29, లెబనాన్‌లో 286.83, స్పెయిన్‌లో 281.58 టన్నుల బంగారం నిల్వల ఉన్నాయి. భారత్‌కు స్వర్ణ యుగం ప్రారంభమైందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అయితే ఇది కొనసాగాలంటే.. దేశంలో శాంతి సుస్థిరతలు ఉండాలని, కేంద్రంలో బలమైన నాయకత్వం ఉండాలని వాళ్లు సూచిస్తున్నారు.


# వాహనదారులకు అలర్ట్.. ఈ డాక్యుమెంట్ లేకుంటే జైలు శిక్ష, జరిమానా

అమరావతి : జూన్ 1 నుంచి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ రూల్స్ అమల్లోకి రానున్నాయి. ఈ నియమాలను ఎవరైనా ఉల్లంఘిస్తే.. వారికి భారీగా జరిమానా విధించడమే కాక. జైలు శిక్ష కూడా పంపిస్తామని ఆర్టీఓ అధికారులు తెలిపారు. ఇక మైనర్లకు బండ్లు ఇస్తే.. 25 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించిన సంగతి తెలిసిందే. అలానే ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి ఆర్టీవో ఆఫీసుకు వెళ్లాల్సిన పని లేదు. ఇక ఈ రూల్స్ దేశవ్యాప్తంగా అంటే అన్ని రాష్ట్రాల్లో అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ వాహనదారులకు కీలక అలర్ట్ జారీ చేసింది ప్రభుత్వం. ఆ పత్రాలు లేకుండా.. రోడ్ల మీదకు వస్తే.. జరిమానా విధించడంతో పాటు.. జైలు శిక్ష కూడా పడుతుందని హెచ్చరించింది. ఇంతకు ఆ పత్రాలు ఏవంటే. ఏపీలోని వాహనదారులకు కీలక అలర్ట్ జారీ చేసింది ప్రభుత్వం. ఇకపై థర్ పార్టీ బీమా లేకుండా నడిపే వాహనాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించింది. ఇందుకోసం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలని.. ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాక బీమా పత్రాలు లేని వాహనదారులపై కేసులు నమోదు చేయాలని సూచించింది. ఈమేరకు ఏపీ రవాణా శాఖ కమిషనర్.. మనీష్ కుమార్ సిన్హా.. ఆదేశాలు జారీ చేశారు. బీమా పత్రాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం.. ఈ ఏడాది ఏప్రిల్ 2న కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇకపై రహదారి భద్రతలో భాగంగా.. వాహనాలకు తప్పనిసరిగా బీమా ఉండేలా చూడాలని ఆదేశించింది. ఈమేరకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా థర్డ్ పార్టీ బీమా లేని వాహనాల వల్ల



ప్రమాదాలు జరిగితే.. అలాంటి ఘటనల్లో.. చనిపోయిన బాధితుల కుటుంబాలకు ఎలాంటి బీమా సాయం అందటం లేదు. ఈక్రమంలోనే కేంద్రం.. వాహనాలకు కచ్చితంగా బీమా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీనికి తగ్గట్టుగానే ఏపీ ప్రభుత్వం ఏప్రిల్ 3న మెమో జారీ చేసింది. వాహనాల బీమాకు సంబంధించి తరచుగా మోటారు వాహన ఇన్‌స్పెక్టర్ తరచుగా తనిఖీలు చేయాలంటూ.. తాజాగా ఆర్‌జేటీసీలు, డీటీఓలకు కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. బీమా లేకుండా పట్టుబడే వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆదేశాల్లో ప్రస్తావించారు. అంతేకాక బీమా లేకుండా పట్టుబడిన వాహనదారుడిపై మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీని ప్రకారం.. ఇకపై బీమా లేకుండా తొలిసారి పట్టుబడే వాహనదారుడికి 3 నెలల వరకు జైలు శిక్ష లేదా 2 వేల రూపాయల జరిమానా విధిస్తారు.

# A Terrorist is a Terrorist in Any Language: EAM Jaishankar in Singapore



